జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 5 సంచిక 347 | హైదరాబాద్, అక్టోబరు 08 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

# మహిళలకు పెద్ద పీఠ..

## సగభాగం మహిళలకు.. :పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: దేశాన్ని కూడా స్త్రీ గా చూసేది ప్రపంచంలో భారత దేశం ఒక్కటే..– అయినా మహిళ రిజర్వేషన్లు దశాబ్దాలుగా బిల్లు రూపంలో ఉండడం హాస్యాస్పదం.. దేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో సగం స్త్రీలు ఎందుకు లేరు? ఏ ఎన్నికలు వచ్చినా బిల్లు ప్రస్తావన కచ్చితంగా వస్తుంది కానీ పార్లిమెంట్ గడప దాటి బయటకు రాదు. రాజకీయ పార్టీలకు సరైన చిత్తశుద్ధి లేకపోవడం వల్లే మహిళా రిజర్వేషన్లు ఆమోదం పొందడం లో విఫలం అవుతుంది. పెత్తందారీ రాజకీయం స్థానంలో ప్రజల రాజకీయం రావాలంటే కచ్చితంగా మహిళ ప్రాతినిత్యం పెరగాలి మహిళకు 50%రిజర్వేషన్లు కల్పించడమే మా ధ్యేయం

## మా పార్టీలో కంటెంట్, కటౌట్ ఉంది.. మాదే విజయం: కేటీఆర్



హైదరాబాద్ : సబ్జెక్టు ఉన్న తెలుగు సినిమాలు పాన్ ఇండియా సినిమాలుగా ప్రాధాన్యతను దక్కించుకుంటున్నాయి. ఆ మాదిరిగానే మా పార్టీలో కంటెంట్, కటౌట్ ఉంది.. మాకే విజయం దక్కుతుందని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రగతి భవన్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితిపై కేటీఆర్ మాట్లాడారు. ఈ దేశంలో ప్రతీ ఒక్కరూ సమానం. కేసీఆర్ మా పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చి, దానికి సంబంధించిన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించామన్నారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని కేటీఆర్ తెలిపారు. పార్టీ పేరు మార్పుపై ఎన్నికల సంఘం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని తాము భావిస్తున్నామని చెప్పారు. గత 8 నెలల నుంచి దేశంలోని వివిధ రాజకీయ నాయకులు, రైతులు, ప్రజా సంఘాలు, ఆర్థికవేత్తలతో కేసీఆర్ చర్చలు జరిపారు. ఆ తర్వాతనే జాతీయ స్థాయిలోకి వెళ్లాలని నిర్ణయించారు. 2024 ఎన్నికలే తమ టార్గెట్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీని అభివృద్ధి చేశారు. ఆ అభివృద్ధిని చూసి పంజాబ్ ప్రజలు ఆప్‌కు ఓటేశారు. అక్కడ అధికారంలోకి వచ్చారు. అట్లనే తాము కూడా చేస్తాం. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో మాకు పాజిటివ్ ఉంది. కర్నాటకలో కుమారస్వామితో కలిసి పోటీ చేస్తాం. కర్నాటక, మహారాష్ట్ర సర్పంచులు కూడా మమ్మల్ని తెలంగాణలో కలపమని అడుగుతున్నారు. తమ పార్టీ ప్రభావం పక్క రాష్ట్రాల్లో ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల్లో పోటీ చేయడం తప్పదని కేటీఆర్ అన్నారు.

## మునుగోడులో టీఆర్ఎస్ విజయానికి ...

# అందరూ కలిసి పని చేయాలి

## ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్ : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ విజయానికి అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని టీఆర్ఎస్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌కు కేసీఆర్ సూచించారు. భవిష్యత్‌లో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో నేతలందరికీ అవకాశాలు వస్తాయని సీఎం పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సూచన మేరకు కూసుకుంట్ల గెలుపు కోసం కృషి చేస్తామని నర్సయ్య గౌడ్, ప్రభాకర్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని టీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉద్యమకారుడిగా పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డినే కోరుకుంటూ స్థానిక నాయకులు, కార్యకర్తలు, జిల్లా పార్టీ నాయకత్వం, నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, సర్వే రిపోర్టలను పరిశీలించిన తర్వాత సీఎం కేసీఆర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 2003 నుంచి టీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తెలంగాణలో జరిగిన పలు ఉపఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో (మిగతా 2లో..)

## కూసుకుంట్లకు బీ ఫాం అందజేసిన కేసీఆర్




మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శుక్రవారం సీఎం కేసీఆర్ పార్టీ బీ ఫాం అందజేశారు. ఉప ఎన్నికల ప్రచారం, తదితర ఖర్చుల కోసం పార్టీ నిధుల నుంచి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సీఎం కేసీఆర్ రూ.40 లక్షల చెక్కును అందజేశారు. మునుగోడు అభ్యర్థిగా ఎంపికైన అనంతరం సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రగతి భవన్ కు వచ్చారు. ఈ సందర్భంగా తనను ఎంపిక చేసినందుకు సీఎం కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంట మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస రెడ్డి ఉన్నారు.

## తెలంగాణలో....

# చంద్రబాబుకు రాజమార్గం!

### మళ్ళీ టిడీపి కి జీవం
### పార్టీ వీడిన సీనీయర్లు టీడిపి వైపు చూపు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రా పార్టీగా టీడీపీకి ముద్రవేసిన కేసీఆర్ ఇక ఆ పార్టీ మీద విమర్శలు చేయలేరు. కారణం ప్రాంతీయవాదానికి కాలం చెల్లడంతో జాతీయవాదాన్ని అందుకున్నామని గతించిన టీఆర్ఎస్ పార్టీకి చెందిన లీడర్లు చెప్పడం గమనార్హం. కులం, మతం, ప్రాంతం చాలా సున్నితమైనవి. వాటికి భావోద్వేగాలను జోడిస్తే ఆలోచనాశక్తి లోపిస్తుంది. ఫలితంగా వ్యక్తిగత లబ్దిపొందొచ్చనే సిద్ధాంతాన్ని కేసీఆర్ ఇప్పటి వరకు నడిపారు. రెండుసార్లు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడం ద్వారా తెలంగాణకు సీఎం అయ్యారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ కు భావోద్వేగాలను జోడించడం ద్వారా అనూహ్య ఫలితాలను అన్ని విధాలుగా ఆయన పొందారు. ఆర్థిక స్వేచ్ఛ అంశంలో ఆకాశానికి ఎదిగిన ఆయన ఇప్పుడు విశాలదృక్పదాన్ని అందుకున్నారు. ఒకప్పుడు ఆంధ్రోళ్లు దోపిడీదారులంటూ తెలంగాణ జనాన్ని రెచ్చగొట్టారు. ప్రాంతీయ విద్వేషాల్ని తారాస్థాయికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా కలిసున్న తెలుగు వాళ్లను పరస్పర శత్రువుల్లాగా మార్చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టడం మంచిదికాదని ఆనాడు పదేపదే చెప్పిన చంద్రబాబును తెలంగాణ నుంచి తరిమికొట్టాలంటూ పిలుపునిచ్చారు. ఇప్పుడు అప్పట్లో చంద్రబాబు చెప్పిన మాటలను అటూఇటూ తిప్పుతూ తెలుగు వాళ్ల –అలయ్ బలయ్– సూత్రాన్ని కేసీఆర్ సూత్రీకరిస్తున్నారు.
బీఆర్ఎస్ స్థాపనతో కేసీఆర్ నిజస్వరూపాన్ని చాలా వరకు తెలుసుకున్న తెలంగాణ జనం తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని టాక్. ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబునాయుడు 1996 నుంచి 2004 వరకు చేసిన పనులను గుర్తు చేసుకుంటున్నారు. ఆనాడు ఆయన వేసిన పునాదులపై నిర్మితమైన సంపన్న తెలంగాణ గురించి మాట్లాడుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ రెవెన్యూ మొత్తాన్ని హైదరాబాద్ లోనే కేంద్రీకరించడం ద్వారా ఇప్పుడు సిరుల పంట కురుస్తోంది. (మిగతా 2లో..)

## కేంద్ర ప్రభుత్వం నిద్రపోతున్నది..

# కళ్లు తెరిచి కాఫీ వాసన చూడాలి

### దేశ ఆర్థిక పరిస్థితిపై మోదీ సర్కారుకు మాజీ ఆర్థికమంత్రి చిదంబరం చురకలు



న్యూఢిల్లీ: కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుకు.. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పీ చిదంబరం చురకలు అంటించారు. దేశంలో ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఆయన ఎత్తిచూపారు. ధరల పెరుగుదలపై మోదీ సర్కారు సింపుల్‌గా కుంటిసాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా ఇలాగే ఉంటే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉన్నదని చిదంబరం హెచ్చరించారు. దేశ ఆర్థిక పరిస్థితి గురించి అందరూ ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే సంతోషంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. రూపాయి పతనానికి, ధరల పెరుగుదలకు, వృద్ధి మందగించడానికి కేంద్రం ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపుతున్నదని, ఇది ప్రభుత్వం చేతులు ఎత్తేసిందనడానికి నిదర్శనమని అన్నారు.

## ఓలా..ఉబర్..ర్యాపిడో ఆటో సర్వీసులపై నిషేధం




కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో ఆటో సర్వీసులపై నిషేధం విధించింది. అధిక ఛార్జీలు వసూల్ చేస్తున్నాయంటూ ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో మూడు రోజుల్లో సర్వీసులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఓలా, ఉబర్?లు రెండు కిలోమీటర్ల కంటే తక్కువ దూరం ఉన్నప్పటికీ 100 రూపాయలు వసూల్ చేస్తున్నాయంటూ ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఎక్కువ ధరలు వసూల్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. వెంటనే వాటిని నిషేధిస్తున్నామని ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ టీహెచ్ఎం కుమార్ తెలిపారు. కర్ణాటకలో కనీస ఆటో చార్జ్ మొదటి 2 కిలోమీటర్లకు 30, ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 15 రూపాయలుగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల కంటూ క్యాబ్?లలో ఎక్కువ ఛార్జీలు వసూల్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మెట్రో సర్వీసుల వేళలు పొడిగింపు



హైదరాబాద్ :మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్. మెట్రో సర్వీసుల వేళలను పొడిగించారు. ఇక నుంచి రాత్రి 11 గంటల వరకు మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి ఈ సర్వీసులు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నట్లు మెట్రో అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం చివరి మెట్రో రాత్రి 10:15 గంటల వరకే అందుబాటులో ఉంది. ఈ సమయాన్ని 11 గంటల వరకు పొడిగించడంతో.. ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా వాట్సాప్ ద్వారా మెట్రో ప్రయాణానికి సంబంధించిన టికెట్‌ను బుకింగ్ చేసుకునే సేవలను ఇటీవలే ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సీఈఓ, ఎండీ కెవీబీ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.
వాట్సాప్ ద్వారా టికెట్ బుకింగ్ ఇలా..
మెట్రో ప్రయాణికులు మొదట 8341146468 నంబకు వాట్సాప్ ద్వారా హాయ్ అనే సందేశాన్ని పంపించాలి. దానికి వెంటనే మరో సందేశంతో ఒక లింకు వస్తుంది. లింకును ఓపెన్ చేయగానే వెబ్‌సైట్ ఓపెన్ అవుతుంది. ఆ తర్వాత ప్రయాణం చేసే మార్గాన్ని చూపిస్తుంది.




జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి బయలుదేరిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తన నివాసం నుండి కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శిలు , సీనియర్ నాయకులతో కలిసి మునుగోడుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, డప్పు గిరిబాబు, మేకల ముత్యం రెడ్డి, పల్లె నర్సింగరావు, డాక్టర్ బి.వి చారి, వేముల సంతోష్ రెడ్డి, గిల్బర్ట్ పెద్దాపురం కుమారస్వామి రజక, కొరపాక అంజి, కంచర్ల సోమిరెడ్డి, జెసిబి రాజు, మస్క సుధాకర్, పిట్టల నరేష్, సంపత్ ,నందికంటి శివ , బాబు, దుర్గయ్య, శ్రీధర్ , చంద్రారెడ్డి ,రామకృష్ణ, మల్లారెడ్డి, అశోక్ ,రాజ్ కుమార్, శ్యామ్, సాయికుమార్, మైకేల్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్**



చేవెళ్ల అక్టోబర్ 07 (ప్రజాపాలన).:చేవెళ్ల మండల కేంద్రంలో ఈనెల 15, 16 తేదీలలో జరిగే సిఐటియ. జిల్లా మహాసభల పోస్టర్ను సిఐటియు చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ మాట్లాడుతూ సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పోస్టర్ను ఆవిష్కరిస్తూ పిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మికులు బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 53 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ జీవోలను సవరించకుండా గెజిట్ చేయకుండా కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు ఈ చేవెళ్ల డివిజన్లో అనేక కంపెనీలకు కార్మిక చట్టాల ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని కంపెనీలకు కనీసం బోర్డులు కూడా లేవని ఫైర్ సేఫ్టీ లేదు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదు 12 గంటల పని చేయిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరిగినా కార్మిక శాఖ అధికారులు స్పందించడం లేదని అన్నారు కార్మికుల సమస్యల పై ప్రభుత్వాలతో ఏ విధంగా పోరాటం చేయడానికి దిశా నిర్దేశం చేసుకోవడానికి కొత్తూరులో ఈనెల 15 ,16 తేదీలలో సిఐటియు రంగారెడ్డి జిల్లా మహాసభలు జరుగుతున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎర్రవల్లి శ్రీనివాస్ సిఐటియు నాయకులు బాలకృష్ణ జంగయ్య రాజు తదితరులు పాల్గొన్నారు

## వన్యప్రాణుల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

**జిల్లా అటవీ శాఖ అధికారి దినేష్ కుమార్**
**వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 07 (ప్రజాపాలన, ప్రతినిధి) : వన్య ప్రాణుల సంరక్షణ తోపాటు అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి దినేష్ కుమార్ అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవం పురస్కరించుకొని వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని ఆసిఫాబాద్, రెబ్బన, రేంజ్ కార్యాలయాల సిబ్బందితో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుండి నిర్వహించిన ర్యాలీని ఫ్లయింగ్ స్కాడ్ ఎఫ్ డి ఓ వేణు బాబుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ తో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. కేవలం అటవీ అధికారులతో మాత్రమే సంరక్షణ సాధ్యం కాదని, దీంతో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. వన్యప్రాణుల రక్షణకు సిబ్బంది నడుంకట్టాలని తెలిపారు. జిల్లాలో అటవీ ప్రాంతం సంరక్షించడంతో పాటు అన్య ప్రాణులను కూడా రక్షించాలని తెలిపారు. రవి ప్రాంతం రక్షణ కోసం ప్రజలతో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేసినప్పుడే అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో అటవీ రక్షణ కోసం వేగులను ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, రెబ్బెన,రేంజ్ అధికారి అప్పలకొండ, గాడిపెల్లి శ్రీధర్ చారి, డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీణ్ కుమార్, సరోజ రాణి, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, పాల్గొన్నారు.

# ముందుకు సాగని గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే భూ సేకరణ



మధిర అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గ్రీన్ ఫీల్డ్ హైవేకి కావలసిన భూసేకరణ మధిర నియోజకవర్గంలో ముందుకు సాగటం లేదు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేకసార్లు అధికారులు భూసేకరణపై రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. రైతుల నుండి సేకరించే భూములకు ప్రభుత్వం ఏ రకమైన పరిహారం ఇస్తుందో వివరంగా అధికారులు చెప్పకపోవడంతో రైతుల భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. రైతన్న నుండి భూములు బలవంతంగా లాక్కుంటున్నారంటూ ఇప్పటికే చింతకాని మండలం కుదువురికి చెందిన రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఖమ్మం నుండి మధిర నియోజకవర్గం మీదుగా విజయవాడ వరకు నూతనంగా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం రైతుల నుండి కావలసిన భూములను సేకరించేందుకు ఖమ్మం ఆర్డిఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో గతంలో రెండు సార్లు బాధిత రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు. ఖమ్మం నుండి విజయవాడ వరకు 90 కిలోమీటర్ల వరకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేని మంజూరు చేసింది. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం 433 హెక్టార్ల భూమి అవసరం ఉంది. ఈ రహదారి వి వెంకటాయపాలెం నుండి మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం కొదుమూరు నేరడ నాగిలిగొండ బోనకల్ మండలం తూటికుంట్ల నుండి వల్లాపురం, పెద్ద బీరవల్లి, బ్రాహ్మణపల్లి నుండి మధిర మండలం రొంపి మల్ల, సిరిపురం, ఆత్కూరు, మాటూరు, నిదానపురం, దెందుకూరు నుండి ఎర్రుపాలెం మండలం మీనవోలు, పెగళ్ళ పాడు, రేమిడి చర్ల మీదగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి వెళ్తుంది. ఈ రహదారి ఖమ్మం జిల్లాలో 60 కిలో మీటర్లు ఉండగా కృష్ణా జిల్లాలో 30 కిలోమీటర్లు ఉంది.

నాలుగు వేల ఆరు వందల కోట్ల రూపాయలతో ఈ రహదారి కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుంది. రహదారి నిర్మాణం చేసే గ్రామాల్లో రైతులకు చెందిన భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం రెవెన్యూ అధికారులు సేకరించాల్సి ఉంది. దీనిలో భాగంగా తొలి విడతలో వల్లాపురం, పెద్దబీరవల్లి, నిదానపురం, మీనవోలు బాధితుల రైతులతో అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మరోసారి సిరిపురం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు రైతులు మాట్లాడుతూ వ్యవసాయ భూములను ఎట్టిపరిస్థితిలో వదులుకునేది లేదన్నారు. కేవలం ఈ భూమిని నమ్ముకొని మాత్రమే వ్యవసాయం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు రైతులు తెలిపారు. కుటుంబ జీవనాధారానికి ఆసరాగా ఉన్న భూములు కాస్త ప్రభుత్వం తీసుకుంటే తామెలా బతకాలంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరూ ఏకగ్రీవంగా భూములు ఇచ్చేది లేదంటూ ఆర్డీవోకి వినతి పత్రాలు అందజేశారు. మరి కొంతమంది రైతులు మాత్రం ఎకరానికి కోటి రూపాయలు పరిహారం ఇస్తే తమ పంట భూములు ఇస్తామని చెబుతున్నారు దీంతో రెండేళ్లుగా గ్రీన్ ఫీల్డ్ హైవే భూముల సేకరణ కార్యక్రమం మందకోడిగా కొనసాగుతుంది.

## బయటకు వెళ్లాలంటే వీధి కుక్కలతో భయం భయం

**రోజురోజుకు ఎక్కువవుతున్న కుక్కల సంతతి.**



చేవెళ్ల, అక్టోబర్ 07.(ప్రజాపాలన) :గ్రామ సింహాల (కుక్కల) బెడద రోజురోజుకీ ఎక్కువైపోతోంది. వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కుక్కల దాడితో పదుల సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల పాలవుతున్నారు. శునకాల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రజలు (అంగడి బజార్ కాలనీ వాసులు) వాపోతున్నారు.జనాలు కుక్కల బెడద నుంచి విముక్తి కల్పించాలని వినతులు వస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. దీంతో ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంటబడుతూ కుక్కలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈకంగారులో వాహనం వేగం పెంచి పలువురు అదుపుతప్పి కిందపడి పోయి గాయాలపాలవుతున్నారు. కుక్కకాటుతో ర్యాబిస్ వ్యాధి సంక్రమించి నిర్లక్ష్యం చేస్తే మనిషి ప్రాణాలు సైతం పోయే ప్రమాదం ఉంది. వాటిని నివారించాల్సిన బాధ్యత స్థానిక సంస్థలదే. కుక్కలను చంపరాదు, వాటి సంతతి నివారణకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలి, సంతాన నిరోధక ఇంజెక్షన్లు వేయాలి. వీధి కుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు గ్రామస్తులు కోరారు.

## కెసిఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: రేగుంట చంద్రశేఖర్, సిపిఐ




బెల్లంపల్లి అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి కే, చంద్రశేఖర్ రావు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ సిపిఐ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్ అన్నారు. శుక్ర వారం స్థానిక బాబు క్యాంపు ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, కాంట్రాక్టు అనే పదేమీ లేకుండా ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికున్ని పర్మినెంట్ చేస్తానని, దానికి అనుగుణంగా వారికి జీతభత్యాలు కూడా ఇస్తానని ఇచ్చిన హామీలను ఆయన నిలబెట్టుకోవాలని అన్నారు,రాష్ట్ర రాజకీయాల్లో నుండి దేశ రాజకీయాల్లోకి వెళుతున్నందుకు స్వాగతిస్తూనే, దానితోపాటు సింగరేణి కార్మికుల, అసంఘటిత కార్మికుల పట్ల ఉద్యమ సమయంలో ఇచ్చిన వాగ్దానాల్ని అమలు చేయాలని, ఎలాగైతే సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకోవటానికి చేసిన వాగ్దానాల్ని, కార్మికులకు సంబంధించిన హక్కుల్ని కాలరాయకుండ వెంటనే సింగరేణికి ఎన్నికలు నిర్వహించి కార్మికులకు అండగా ఉండాలని ఆయన అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల్ని కాలరాస్తూ, విమాన యాన్నాన్ని, రైల్వేలను, ప్రైవేటు పరం చేస్తూ ఆదానీ ,అంబానీలకు, కట్టబెడుతున్నారని, కార్మిక వర్గాన్ని చిన్నాభిన్నం చేస్తూ, ఈ భారత దేశ సంపదను కొంతమందికే దోచిపెట్టే విధంగా జరుగుతోందని, ఈ తరుణంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి, కార్మికులను పోరాటాలకు సమాయత్తం చేయటానికి ఈనెల 9న మంచిర్యాల జిల్లా ఏఐటీయూసీ మహాసభలను స్థానిక సింగరేణి కళావేదికలో నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కాలవైన శంకర్ రాష్ట్ర నాయకులు మిట్టపల్లి వెంకట స్వామి చిప్ప నరసయ్య తదితర నాయకులు వస్తున్నారని, ఈ మహాసభలకు జిల్లాలోని కార్మికులు, కర్షకులు, మేధావులు, విద్యార్థులు, నియోజక వర్గంలోని ప్రజలందరూ, హాజరై జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దాగం మల్లేష్, మిట్టపల్లి వెంకటస్వామి, డిఆర్, శ్రీధర్, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో సర్వీసుల వేళలు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఏ మెట్రో స్టేషన్ నుంచి ప్రయాణం ప్రారంభించి, ఎక్కడ దిగుతారో నమోదు చేయాలి. ఆ తర్వాత టిక్కెట్ ఒకరి కోసమా, తిరుగు ప్రయాణమా అని అడుగుతుంది. వీటిని ఎంపిక చేసుకున్న తర్వాత టిక్కెట్ కోసం చెల్లించాల్సిన రుసుమును చూపిస్తూ ప్రోసీడ్ బటన్ బ్లూ కలర్ చూపిస్తుంది. దాన్ని నొక్కగానే పే నౌ బటన్ వస్తుంది. అక్కడి నుంచి యుపీఐ, లేదా ఇతర అకౌంట్ల ద్వారా టిక్కెట్ కోసం చెల్లింపులు చేయవచ్చు. టిక్కెట్ కోసం నిర్ణీత చెల్లింపు చేసిన తర్వాత క్యూర్ కోడ్తో టికెట్ వస్తుంది. దాని మెట్రో స్టేషన్లో ఎంట్రీ గేటు వద్ద క్యూఆర్ కోడ్ రీడర్ ముందు చూపితే లోపలి వెళ్లేందుకు అనుమతిస్తుంది. ఈవిధంగా అరచేతిలోని స్మార్ట్ఫోన్ ద్వారా మెట్రో రైలు టిక్కెట్లను అత్యంత సులభంగా కొనుగోలు చేసి ప్రయాణం చేయవచ్చని తెలిపారు.

## అందరూ కలిసి పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మునుగోడు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే 2018లో జరిగిన ఎన్నికల్లో పరాజయంపాలయ్యారు. అప్పటినుంచి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్గా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయడంతో మునుగోడు ఉపఎన్నిక అనివార్యమయింది.

## లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించాలి

**తుడుం దెబ్బ, ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకుల డిమాండ్**



బెల్లంపల్లి అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: చట్టబద్ధత లేని లంబాడీలను గిరిజనుల జాబితా నుండి తొలగించాలని, తుడుం దెబ్బ, ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు, శుక్రవారం డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ, గ్రామాలను గుర్తించి, ఏజెన్సీ గ్రామపంచాయతీలలో పీసా చట్టాన్ని పకడ్ బందీగా అమలు చేయాలని, చట్టబద్ధతలేని లంబాడాలను, గిరిజన, ఆదివాసీల జాబితా నుండి తొలగించాలని తాండూరు మండల తాసిల్దార్ కు శుక్రవారం నాడు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కుర్సింగ బాబురావు, యాపల సమ్మయ్య,రెబ్బెన రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు రాజమార్గం!

(మొదటి పేజీ తరువాయి)

పేదోడు కూడా కోట్లకు అధిపతులుగా ఉన్నారంటే ఆనాడు ఉమ్మడి ఏపీ రెవెన్యూను హైదరాబాద్ చుట్టుపక్కల కుమ్మరించడమే. విజన్ 2020 కళ్లకు కట్టినట్టు తెలంగాణ వ్యాప్తంగా ఇప్పుడు కనిపిస్తోంది. ఇదంతా చంద్రబాబు చలువేనంటూ చెప్పుకోవడం ప్రారంభం అయింది. అందుకే, టీడీపీ పూర్వ వైభవం కోసం తెలంగాణలో కొత్త ఎత్తుగడతో రీ ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధం అవుతోంది.

కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ గురించి చంద్రబాబు చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. అంటే, దాన్లో ఎన్నో రాజకీయ కోణాలను వెదుక్కోవచ్చు. రెండు దశాబ్దాల క్రితమే కేసీఆర్ అంటే ఏమిటో జనానికి బాబు చెప్పారు. ఇప్పుడు ఆయన చెప్పిన మాటలు వాస్తవరూపంలోకి వచ్చాయి. బహుశా ఆ చిరునవ్వు అందుకేనేమో! తెలుగు వాళ్ల ఐక్యత, ఆత్మగౌరవం కోసం పోరాడిన పార్టీ టీడీపీ. దాన్ని కాదని వెళ్లిన తెలంగాణ జనం తప్పు తెలుసుకున్నారని అర్థం వచ్చేలా బాబు చిరునవ్వు ఉందేమో! ఇప్పటి వరకు కేసీఆర్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిందే చూశారు. ఇక తాను ఇస్తానంటూ సంకేతం వచ్చేలా ఆ చిరునవ్వును తీసుకోవచ్చేమో! ఇలా అనేక భావాలు వచ్చేలా చంద్రబాబు చిరునవ్వు బీఆర్ఎస్ పార్టీ స్థాపనకు అన్వయించుకోవచ్చు.

వాస్తవంగా ఉమ్మడి ఏపీలో టీడీపీకి కంచుకోటగా తెలంగాణ ఉండేది. స్వర్గీయ ఎన్టీఆర్ వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ఒక చరిత్ర. తెలంగాణ రాష్ట్రంలోని పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం ఒక సంచలనం. మహిళలకు ఆస్తిలో సగభాగం ఇస్తూ చట్టాన్ని చేయడం రాజకీయ విప్లవం. కూడు, గుడ్డ, నీడ నినాదంతో ప్రజల్లోకి వచ్చిన ఎన్టీఆర్ ను ఆరాధించిన ప్రాంతాల్లో తెలంగాణది సింహభాగం. ఆంధ్రా, రాయలసీమ కంటే ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ ఎక్కువ ఎమ్మెల్యేలు తెలంగాణలో ఉండే వాళ్లు. బీసీ ఓటు బ్యాంకు ఇప్పటికీ ఆ పార్టీ సొంతం. కానీ, ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొట్టడం ద్వారా టీడీపీని వ్యూహాత్మకంగా కేసీఆర్ బలహీన పరిచారు.

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తరువాత తిరిగి బీసీ లీడర్లు టీడీపీ వైపు చూస్తున్నారని సమాచారం. కేసీఆర్ ఎత్తుగడలకు చెక్ పెడుతూ ఈసారి చంద్రబాబు వ్యూహాత్మకంగా చక్రం తిప్పాలని ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా కమిటీలను టీడీపీ ఏర్పాటు చేసింది. ఆంధ్రా పార్టీగా ముద్రవేసి టీడీపీని దెబ్బకొట్టడం ద్వారా టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బలోపేతం చేశారు. ఆ పార్టీలోని 90శాతం మంది పూర్వపు టీడీపీ లీడర్లే. తెలుగుదేశం పార్టీ బీ టీమ్ గా ఉండేది. ఇప్పుడు బీఆర్ఎస్ ఏర్పడిన తరువాత సెంటిమెంట్ కు కాలం చెల్లింది. తిరిగి బడుగు, బలహీనవర్గాలకు చెందిన కురువృద్ధులు టీడీపీ పంచకు రావడానికి సిద్ధం అవుతున్నారు. అయితే, చంద్రబాబు మాత్రం యువ రక్తాన్ని నింపడం ద్వారా పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ముందడుగు వేస్తున్నారు. మొత్తం మీద కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ రూపంలో చంద్రబాబుకు తెలంగాణలో రాజమార్గం ఏర్పడింది.

# కంటతడి పెట్టించిన అంబేద్కర్ లేఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా పాలన ప్రతినిధి.: నేను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం మీ అందరికి ఖచ్చితంగా గుర్తుండే ఉంటుంది. నా రాజీనామా లేఖను 27 సెప్టెంబరు 1951న ప్రధానమంత్రి గారికి సమర్పించి.. నా రాజీనామా తక్షణమే ఆమోదించ వలసిందిగా కోరాను. కానీ శుక్రవారం 28 తర్వాత పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు మంత్రి పదవి భాద్యతలు నిర్వహించాలని కోరారు. రాజ్యాంగం మీద గౌరవం, ప్రధాని అభ్యర్థన మేరకే జరిగిందని మీరు గ్రహించాలి. మంత్రి పదవికి రాజీనామా చేసిన కారణాలను సభలో వివరణ ఇవ్వడానికి అనుమతి ఉన్నప్పటికీ పాటించ లేదు. నేను గత కొన్ని రోజులు బాగా ఆలోచించి చివరికి వివరణ ఇవ్వాలని ముందుకు వచ్చాను. మంత్రివర్గం లో అభిప్రాయం భేదాలు ఉన్నప్పటికీ కొన్ని సార్లు బయాటపెట్టడం సవ్యంగా ఉండదు. తన రాజీనామాకు గల కారణాలు తెలపకుంటే ప్రజలు అపార్థం చేసుకోవచ్చు. ఏదో లోపం వున్నది కాబట్టే కారణాలను చెప్పలేదని భావించ వచ్చు. ప్రసార మాధ్యమాలు దుష్ప్రచారం చేయవచ్చు.. ఆగస్టు 1946 లోనే మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసినప్పుడు నేను కేంద్ర మంత్రి పదవికి అనర్హుడుగా భావించి నన్ను తీసుకోలేదేమో అనుకున్నాను.

తన స్థాయిని తగ్గించేందుకే

నెహ్రూ గారు నన్ను న్యాయశాఖ మంత్రిగా తన మంత్రివర్గం లోకి ఆహ్వానించినప్పుడు నాగు ఆశ్చర్యం వేసింది. దేశాభివృద్ధికి పాటుపడే సమయం వచ్చినప్పుడు దానిని సద్వినియోగం చేయడమే ఉత్తమం అని భావించి మంత్రి వర్గంలో చేరాను. నిజానికి న్యాయ శాఖ మంత్రి పదవి ఒక నామమాత్రపు పదవి తప్ప దానికి ప్రభుత్వాన్ని నడిపే ఎలాంటి అవకాశం ఉండదు. ఇంతకూ ముందు వైస్రాయ్ కౌన్సిల్లో ముఖ్యమైన శాఖలను నిర్వహించిన అనుభవం వుంది కాబట్టి నా విద్య అనుభవానికి తగిన శాఖ ఇవ్వమని అడిగితె త్వరలోనే ప్రణాళిక మంత్రి శాఖను కూడా అదనంగా ఇస్తానని మాట ఇచ్చారు. నేను మంత్రి వర్గంలో కొనసాగినంత కాలం ప్లానింగ్ డిపార్టుమెంట్ ఏర్పడలేదు. సరికదా ఎన్నో సందర్భాల్లో ఎన్నో నిర్ణయాత్మక కమిటీలు ఏర్పడినప్పటికీ నన్ను ఏ కమిటీలో చేర్చ లేదు. చాలా సార్లు మంత్రివర్గ కూర్పులు మార్పులు జరిగినా నా పొజిషన్ మాత్రం మారలేదు. నాకున్న విద్య అర్హతలు సమర్థత ఎప్పుడు సద్వినియోగం చేయడానికి నోచు కోలేదు.

అంబేద్కర్ విద్య అర్హతలు, సమర్థతకు గుర్తింపు ఏది?

కొంత .మందికి రెండు మూడు శాఖలు ఇచ్చారు. ఆర్థిక, ఫైనాన్స్ శాఖల పైన ఉన్న నా జ్ఞానాన్ని ఏమాత్రం వినియోగించుకునే ఆలోచన ప్రధాన మంత్రి గారు చేయలేదు. నా అసంతృప్తికి మరో కారణం షెడ్యూల్ కులాలకు, వెనకబడిన తరగతుల వారికి తగిన న్యాయం జరగక పోవడం. ముఖ్యంగా బి సి లకు రాజ్యాంగంలో ప్రత్యక్ష రక్షణ ఏర్పాట్లు చేసే అవకాశాన్ని రాజ్యాంగ సభ అనుమతించ లేదు. దానికి బదులు రాష్ట్రపతి గారు ఒక కమిషన్ ను వేస్తె ఆ కమిషన్ పంపే సిఫార్సులను ఆధారంగా తీసుకొని వారికి కార్య నిర్వాహక మండలి ( ఎక్సిక్యూటివ్ గవర్నమెంట్ ) న్యాయం చేయవలసి వుంది. కానీ రాజ్యాంగం అమలులోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పడికి ప్రభుత్వానికి ఆ కమిసన్ గురించి ఆలోచన కూడా రాలేదు. బ్రిటిష్ ప్రభుత్వం ఎప్పుడు షెడ్యూల్డ్ కులాల వారికి ఎలాంటి చట్టపరమయిన రక్షణలు కల్పించ లేదు. పైగా రాజ్యాంగ పరిషత్తును



ఏర్పరిచినప్పుడు అది షెడ్యూల్డ్ కులాల వారికీ ఏరకంగా ఉపయోగ పడుతుందో కూడా ఎవరికీ తెలియదు. రాజ్యాంగ పరిషత్తు లో ఎస్ సి కులాలవారికి కల్పించిన రక్షణలు నాకు తృప్తి కలిగించ లేదు. అయినప్పటికి నేను ప్రభుత్వం కొంత ఆశాజనకంగా పనిచేస్తుందని నమ్మకంతో ఒప్పుకున్నాను. కానీ వాస్తవంగా జరుగుతున్నదేమిటి? ఇప్పటికి వారి పరి పరిస్థితులు మారలేదు. వారిపై నిత్యం అత్యాచారాలు దౌర్జన్యాలు ఎప్పటిలాగే కోనసాగుతునేఉన్నాయి. రోజూ నా దగ్గారికి వందల సంఖ్యలో విన్నపాలు వస్తూనే ఉన్నాయి. హిందువులు తమ ఆకృత్యాలను ఆపలేదు. పోలీసులు కేసులు రిజిస్టర్ చెయ్యడం లేదు. ప్రపంచంలో ఇలాంటి దారుణాలు ఎక్కడైనా ఉన్నాయా అని నేను విస్తు పోతున్నాను. ప్రభుత్వం ఎందుకు ఈ దారుణాలను అరికట్టలేకపోతుందో నాకు తెలియడం లేదు. ప్రధానికి ముస్లింల పైన వున్నా ఆదరణ, శ్రద్ధ ఎస్ సి ల పై ఎందుకు లేదో నాకు ఆశ్చర్యంగా వుంది. ముస్లింలకు రక్షణ కల్పించడంలో ఏమాత్రం అశ్రద్ధ కలిగిన అవసరమైతే నేను ప్రధానిని కూడా నిలదీస్తాను కానీ కేవలం ముస్లింలకే రక్షణ కావాలా? ఎస్ సి లకు, ఎస్ టీ లకు ఇండియన్ క్రిస్టియన్లకు అవసరం లేదా? వాస్తవానికి ముస్లింల కంటే ఎస్ సి, ఎస్ టీ , ఇండియన్ క్రిస్టియన్లకే ఎక్కువ రక్షణ కావాలి..

సమస్య రాజేయ్యాలనే

నేను ఎస్ సి ల విషయంవై మాట్లాడుతూ వారికి కల్పించిన 12.5 % రిజర్వేషన్ లబ్ది వారికి జరగడం లేదని అన్నప్పుడు కేంద్ర హోమ్ మినిస్టరుగారు నాపై నమ్మకం లేకనో ఏమో కానీ ఆయన ప్రభుత్వంలోని అన్ని డిపార్టుమెంట్లకు లేఖ రాసి ఎస్ సి ల రిజర్వేషన్ అమలుపై నివేదిక తెప్పించుకున్నాడు. నివేదికలో ఎక్కువ శాతం నిల్(0) అని కొన్ని రిపోర్టులలో దాదాపు నిల్ అని తెలియచేయబడింది. నా రాజీనామాకు మూడవ కారణం విదేశీ వ్యవహారాలు. ఇది నన్ను చాలా బాదిస్తున్న విషయం. . దురదృష్ట వశాత్తు గడచినా నాలుగేళ్లలో మనకు అందరు దూరమయ్యారు. ఇప్పుడు మనం మన వార్షిక బడ్జెట్ లో కోట్ల రూపాయలు కేవలం సైన్యం మీదనే ఖర్చువు చేస్తున్నాము. మొత్తం ప్రపంచంలో మనకు ఇలాంటి ఉదాహరణ ఎక్కడ కనిపించదు. దీనికి కారణం మనకు స్నేహితులు ఎవ్వరు లేకపోవడవే. మన విదేశీ వ్యవహారాలలో మనకు ముఖ్యంగా కనిపించేది పాకిస్తాన్. ఇంకా దీనిని విశ్లేషిస్తే కాశ్మీర్ సమస్య, తూర్పు బెంగాల్ లోని భారతీయుల అవస్థలు. కాశ్మీర్ సమస్యను మనం పాకిస్తాన్ కు ముడుపెడుతున్నాము.. నా ఉద్దేశంలో హిదువులు, బుద్ధులు ఎక్కువగా వున్నా ప్రాంతాన్ని ఇండియాకు ముస్లింలు ఎక్కువగా వున్న ప్రాంతాన్ని పాకిస్తాన్ కు ఇస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగుతుంది. నా అసంతృప్తికి నాలుగవ కారణం. ఫారం కమిటీ, డిఫెన్స్ కమిటీలు వున్నాయి. వాటిలో ఉన్న సభ్యులకు తప్ప వేరే ఇతర సభ్యులకు వీటి గురించి ఎలాంటి అవగాహన ఉండదు. ఆ కమిటీలో భాద్యత గానీ పాలిసీ తయారు చేయడంలో ఎవ్వరికి ఏ అవకాశం లేదు.

వివక్షకు గురైన హిందూ కోడ్ బిల్లు

అది హిందూ కోడ్ బిల్లు. ఆ బిల్లు ఏవిధంగా వివక్షకు గురి అయ్యిందో మీ అందరికి వివరిస్తాను. ఇది ఏప్రిల్ 11 న పార్లమెంటులో ప్రవేశపెట్ట బడింది. నాలుగు సంవత్సరాల పరిశీలనలో , కేవలం నాలుగు క్లాజులు ఆమోదింపబడి ఏ మాత్రం కనికరానికి నోచుకోకుండా ఏ ఒక్క కన్నీటిబొట్టుకు నోచుకోకుండా చివరికి హత్య చేయబడింది. అది జీవించి వున్న కాలంలో ఒక సంవత్సరం పాటు కనీసం సెలెక్ట్ కమిటీకి కూడా పంపబడలేదు. అది ఏప్రిల్ 9 1948 నా సెలెక్ట్ కమిటీకి నివేదించారు .తిరిగి 12 ఆగస్టు 1948 న హౌజ్ కు వచ్చింది. దానిని 31 ఆగస్టు 1948 న చర్చకోసం ప్రతిపాదించడమైనది, కానీ దానిని 1949 ఫిబ్రవరి సమావేశాలవరకు చర్చకు రావడానికి అనుమతి ఇవ్వలేదు. చర్చ మొదలయిన తరువాత 1949 ఫిబ్రవరిలో 4 రోజులు, 1 రోజు మార్చ్ లో , ఏప్రిల్ లో 2 రోజులు, డిసంబరులో 1 రోజు ఇవ్వడం జరిగింది. ఇక 1950 సంవత్సరం పొడుగునా దీనిని చర్చకు రానివ్వలేదు. 1951 లో ఫిబ్రవరి 5 ,6 ,మరియు 7 తేదీలలో చర్చించారు. పార్లమెంటుకు చివరి సెషన్ కాబట్టి ఏ బిల్లును ఆమోదించడమో లేదా నూతన పార్లమెంటుకు వదిలిపెట్టడమో జరగాలి. అందుకని 17 సెప్టెంబర్ 1951 న క్లాజ్ తర్వాత క్లాజ్ పద్దతిలో చర్చకు తీసుకోవడం జరిగింది. ప్రధానమంత్రి గారు మొత్తం బిల్లు చర్చించి ఆమోదించడం సాధ్యం కాదు కాబట్టి బిల్లును విడదీసి చిన్న చిన్న భాగాలుగా పరిశీలించి చట్టం రూపంలో చేయవచ్చని చెప్పారు. నాకు కనీసం కొంతైన ముందుకు వెళతాము అని అనిపించింది. ప్రధాని ఏ బిల్లులోని వివాహాలు, విడాకుల భాగంగా ప్రవేశ పెట్టామన్నారు. దీనిపై రెండు, మూడు రోజుల చర్చ జరిగిన తర్వాత ప్రధాని గారు మరొక్క ప్రతిపాదన చేశారు అది నా నది నెత్తిన పిడుగు లాంటిది. అది ఏ బిల్లును మొత్తంగా వెనెక్కి తీసుకోవాలని. నేను జీవితంలో అతి పెద్ద షాక్ కు గురి అయ్యాను.

కృంగిపోయిన అంబేద్కర్

నోట మాట రాలేదు. సమావేశాలు ముగిసే టైం అయిపోతుంది కాబట్టి ఇంతకన్నా అతి ముఖ్యమైన బిల్లులు వున్న నేను అర్థం చేసుకునే వాడిని . కానీ దీనికి బదులుగా బనారస్ మరియు అలీగఢ్ విశ్వ విద్యాలయాలల బిల్లులు ముందుకు తీసుక రావడం నన్నెంతో కృంగ తీసింది. ఏ బిల్లుకు నాకు ప్రభుత్వ యంత్రాంగం నుండి గానీ చీఫ్ విప్ నుండి గానీ ఏ మాత్రం సహాయ సహకారాలు దొరక లేదు. సభ్యులకు టైం కేటాయించడంలో నియమాలను ఒక్కడు పెట్టడం జరిగింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఏ బిల్లుకు పూర్తీ వ్యతిరేకి. ఆయన ఎక్కువ సమయం సభలో వుండకపోయేవారు. అతనిపై ప్రధానికి ఏ మాత్రం ఆక్షేపణ లేకపోగా ఆయనతో ఏంటో స్నేహంగా సఖ్యానంగా వుండే వారు. ఆశ్చర్యంగా బిల్లును డ్రాప్ చేయడానికి చూపిన కారణం హాస్యాస్పదంగా వుండింది. బిల్లు పట్ల మెజారిటీ వ్యతిరేకంగా వున్నారని. పార్టీ మీటింగ్లో కూడా నాకు వ్యతిరేకత కానీపించ లేదు. ఏ మధ్యనే జరిగిన సమావేశంలో 120 మంది లో కేవలం 20 మంది బిల్లును వ్యతిరేకించారు. కేవలం మూడున్నర గంటల్లో 44 క్లాజులను పాస్ చేయడం జరిగింది. ప్రతి సారి బిల్లుపాట్ల అనుకూలతనే కనిపించింది తప్ప వ్యతిరేకత లేదు. నేను మంత్రివర్గంలో కొన్ని కారణాల వలన ఇష్టం లేకున్నా బలవంతంగా వున్నాను. ఎందుకంటే రాజ్యాంగం పూర్తీ చేసి దేశ ప్రజలకు అర్పించే భాద్యత నాపై వున్న విషయం నన్ను పదే పదే ఉత్తేజ పరిచేది. ఇక హిందూ కోడ్ బిల్లు మన భారత దేశ చరిత్రలోనే ఇందుకు ముందెన్నడూ లేనివిదంగా భవిష్యత్తులో కూడా ఉండదేమో అన్నంత ఉన్నతంగా బిల్లును తీర్చి దిద్దాను.

ఆరోగ్యాన్ని పణంగా పెట్టి.. అహర్నిశలు కృషి చేసి..

28 నవంబర్ 1949 నా ప్రధానమంత్రి గారు ఇంకేమి అక్కర లేదు ప్రభుత్వం ఏ బిల్లు పట్ల పూర్తిగ కట్టుబడి వున్నది అన్నారు. అలాగే 19 డిశంబర్ న ఏ బిల్లు మనకు ఆర్థిక, సామాజిక న్యాయాన్ని ప్రసాదిస్తుంది కాబట్టి దీని పట్ల ఎవరికీ ఏమాత్రం రవ్వంత అనుమానం కూడా వున్న కూడదు అన్నారు. 26 సెప్టెంబర్ 1951 న ఏ సమావేశాలలోనే ఏ బిల్లు ఆవోదం పొందాలని విశ్వసిస్తున్నాని అన్నారు. ఇంత చెప్పిన తరువాత ప్రధానిని ఎందుకు నమ్మ కూడదో నాకు అర్థం కాదు. ప్రధాని వాగ్దానాలకు ఆచరణలు ఇంట వ్యత్యాసం ఉంటె అది నా తప్పు కాదు. ఏ దేశ మంత్రివర్గం నుండి నేను బయటికి వెళ్లి పోవడం ఏ ఒక్కరికి పెద్ద విచారం కాకపోవచ్చు. ఏది ఏమైనా నేను మంత్రిగా కొనసాగిన కాలంలో నా పట్ల సాదర అభిమానాలు చూపిన నా స్నేహితులందరికీ నా ధన్యవాదాలు. నేను పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయడం లేదు కాబట్టి పార్లమెంట్ సభ్యులందరికి నా కృత్తతలు. హిందూ కోడ్ బిల్లు కోసం అంబెడ్కర్ ఎంత కృషి చేసాడో చివరికి ఎంత వంచనకు గురి అయ్యి ఎంత మానసిక క్షోభ అనుభవించాడో మనం ఊహించ వచ్చు. అయితే మన దేశ జనాభాలో సగం వున్న స్త్రీలు అంబేద్కరుగారికి ఎంతగా రుణ పడి ఉండాలో ఆలోచించాలి.

**సాయిబాబా. బిట్ర.**

## మణుగూరు సింగరేణి డ్రైవర్స్ కు రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాలోత్ రాముడు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా పాలన.: సింగరేణి హెచ్ ఇ ఎం ఎం కార్మికులతో రక్షణ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీకే ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ మాలోత్ రాముడు అక్టోబర్ 1 నుండి 15వ తేదీ వరకు సింగరేణి ఉపరితల గనులలో నిర్వహిస్తున్న భారీ యంత్రాల యేతర వాహన కదలికలపై (గూడ్స్ వెహికల్స్ అండ్ పాసింజర్ వెహికల్స్) డ్రైవర్ల రక్షణ అవగాహన పక్షోత్సవాల సందర్భంగా పీకే ఓసి రక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఓ సీ2 లో నిర్వహించిన డ్రైవర్ల రక్షణ అవగాహన పక్షోత్సవాల కార్యక్రమానికి పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీ మాలోత్ రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఓపెన్ కాస్ట్ గనులలో నిత్యం భారీ యంత్రాలు రద్దీగా నడుస్తూ ఉంటాయని కన్వీనేన్స్ వాహన మరియు ఇతర వాహనాలైన డీజిల్ బోజర్లు, మినీ క్రేన్లు, ట్రాక్టర్ డోజర్లు, నిర్వహణ వాహనాలు ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని ప్రమాదాలు నివారించాలని కోరారు అదేవిధంగా సమయపాలన పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు (%=జ%) అన్ని ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలనీ వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని , దురలవాట్లకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ ఉపయోగించరాదని, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని,గని రహదారులపై, పాటించవలసిన ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని మెడికల్ ఎంవిటిసి శిక్షణ పొంది ఉండాలని తనతో పాటు తన వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రత కూడా తనకు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు రక్షణ విభాగం ఏర్పాటుచేసిన వాహన డ్రైవర్లు పాటించవలసిన విధులు ఎస్ఓపి కరపత్రాన్ని డ్రైవర్ జల్లా అశోక్ తో చదివించారు అనంతరం సామూహిక రక్షణ ప్రతిజ్ఞ చేపించారు, ఈ కార్యక్రమంలో పీకే ఓసి రక్షణ అధికారి శ్రీ ఎం లింగబాబు, వరుణ్, సేఫ్టీ హెడ్ ఓవర్ మెన్ డి కార్తీక్, ఎస్ ఓ పి సమన్వయకర్త నా సర్ పాషా, బి బిక్షపతి, కే ఉపేందర్ పెద్ద ఎత్తున డ్రైవర్లు పాల్గొన్నారు.

## మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రచారం




మేడిపల్లి, అక్టోబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి ఇంటింటా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు,యూత్ సభ్యులు,తెరాస పార్టీ అభిమానులు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ కార్యకర్త మృతి



బోనకల్, అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త వంగాల వెంకటేశ్వర్లు (72) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతదేహానికి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు వంగాల కృష్ణ, మరీదు మల్లయ్య, మర్రి శ్రీను, మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరరావు, కేతినేని నాగేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మందా చిన్నబ్బాయి తదితరులున్నారు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 08, అక్టోబరు 2022


## వీరవిధేయ 'ఖర్గే'తో కాంగ్రెస్ సాధించేదేమిటి?

మనరాజకీయ పార్టీల సంస్థాగత వ్యవహారాలు ప్రజాస్వామ్యయుతంగా నడుస్తున్నాయా? కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికల కోలాహలంలో ఒక వార్త దాదాపుగా ఎవరి దృష్టికీ రాలేదు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పదవీ కాలాన్ని వచ్చే జనవరిలో పొడిగించనున్నారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయన్నది ఆ వార్త సారాంశం. కాంగ్రెస్ 'హై కమాండ్' (అధిష్ఠానవర్గం) ఏకపక్ష నిర్ణయాల అప్రజాస్వామికతను ఎత్తి చూపుతున్న మీడియా, పార్టీ అధ్యక్షుని 'ఎంపిక' ప్రకియలో బీజేపీ అపారదర్శక వైఖరిని ఎందుకు ఉపేక్షిస్తుందని కాంగ్రెస్ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. నిజమేమిటో చెప్పనా? సైనిక తరహా నియంత్రణ శైలిలో బీజేపీ వ్యవహరించడం పరిపాటి కాగా ఎడతెగని, ఆశ్చర్యకరమైన ఘటనా పరంపరకు తావిచ్చేవిగా కాంగ్రెస్ నాయకత్వ పద్ధతులు ఉంటాయి. 'అంతర్గత ప్రజాస్వామ్యాన్ని' పటిష్ఠం చేసుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చేసిన ఒక ప్రయత్నమే ఇటీవల ఆ పార్టీలో నెలకొన్న గందరగోళానికి కారణమని చెప్పవచ్చు. బీజేపీలో నిర్ణయాలు తీసుకునే పద్ధతులు పూర్తిగా భిన్నమైనవి. వాటిపై అగ్ర నాయకత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ కారణంగా ఆ పార్టీ నిర్ణయాలు ఎటువంటి అలజడికీ దారితీయవు, గడబిడలు సృష్టించవు. సీనియర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ల విషయాన్నే చూడండి. గత ఆగస్టులో బీజేపీ పార్లమెంటరీ బోర్డు నుంచి వారిరువురినీ తొలగించారు. అయితే అందుకు కారణాలు ఏమిటో ఎవరూ వెల్లడించ లేదు. అలాగే గత ఏడాది గుజరాత్ ముఖ్యమంత్రి పదవి నుంచి విజయ్ రూపానీకి రాత్రికి రాత్రే ఉద్వాసన చెప్పారు. ఎవరికీ తెలియని భూపేంద్ర పటేల్‌ను కొత్త ముఖ్యమంత్రిగా అధిష్ఠించారు. రూపానీని ఇంత హఠాత్తుగా, అందునా శాసనసభ్యులతో సంప్రదించకుండా, ఎందుకు తొలగించారని ఎవరూ గుండెలు బాదుకోలేదు! నరేంద్ర మోదీ, అమిత్ షాల నేతృత్వంలోని బీజేపీ ప్రజాస్వామిక సభ్యతలకు ప్రాధాన్యమివ్వడం చాలా చాలా అరుదు. ఆ అగ్రనాయక ద్వయం మాటే తుది నిర్ణయం. ప్రధానమంత్రి కేంద్రంగా పెరుగుతోన్న వ్యక్తి పూజ కూడా పార్టీలో ప్రతి ఒక్కరి నుంచి సంపూర్ణ విధేయతను డిమాండ్ చేస్తోంది. ప్రశ్నలు అడగరు, సమాధానాలు ఇవ్వరు. బీజేపీ నాయకత్వానికి పూర్తిగా భిన్నమైనది కాంగ్రెస్ 'హై కమాండ్'. రాజస్థాన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు ఇటీవల మున్నెన్నడూ లేని విధంగా పార్టీ అధిష్ఠానవర్గం నిర్ణయంపై తిరుగుబాటు చేశారు. కాంగ్రెస్ హై కమాండ్ ఎంతగా బలహీనపడిందో ఈ ఉదంతమే స్పష్టం చేసింది. పార్టీ కేంద్ర నాయకత్వానికి సదా విధేయంగా ఉండాలని ఇప్పుడు ఎవరూ భావించడం లేదు. రాజస్థాన్ పరిణామాలే ఇందుకొక తిరుగులేని నిదర్శనం. ఎన్నికలలో తిరుగులేని విజయాలు సాధించినంతవరకు గాంధీ కుటుంబం పార్టీ శ్రేణుల విధేయతను పొందుతూ వచ్చింది. అయితే గత దశాబ్దంలో వరుస అపజయాలతో కాంగ్రెస్ ప్రథమ కుటుంబ ప్రతిష్ఠ మసక బారింది. పార్టీపై పట్టును కోల్పోసాగింది. కాంగ్రెస్ శ్రేణుల నుంచి విధేయతను ఇంకెంత మాత్రం డిమాండ్ చేయలేకపోతోంది. ఏమైతేనేం, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లొత్ ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో రాజీపడ్డారు. దాని నిర్ణయాలను ఆమోదిస్తున్నారు. సోనియా గాంధీకి క్షమాపణలు చెప్పారు. అయితే ఒక సత్యం విస్మరించలేనిది: గాంధీ కుటుంబ వీర విధేయులను సైతం ఇంకెంత మాత్రం విశ్వసించలేని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగానే పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో గాంధీ కుటుంబ విశ్వాసపాత్రులుగా ఉన్న పలువురు నాయకులు తమ 'తటస్థత'కు స్వస్తి చెప్పారు. వృద్ధ నాయకుడు మల్లికార్జున్ ఖర్గే విజయానికి సకల ప్రయత్నాలు చేస్తున్నారు. ఖర్గే వల్ల గాంధీ కుటుంబ ఆధిపత్యానికి ఎటువంటి ఢోకా ఉండబోదని విశ్వసిస్తున్నవారు ఆయనను పార్టీ అధ్యక్ష పదవికి తమ 'అనధికారిక' అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు. స్వతంత్ర ఆలోచనాపరుడైన శశి థరూర్ పార్టీ విధానాలకు నిబద్ధుడుగా ఉండడని ఆక్షేపిస్తున్నారు. 10, జన్‌పథ్ ఆదేశాలను ఖర్గే ఎట్టి పరిస్థితులలోను ఉల్లంఘించడని గాంధీ కుటుంబ విధేయులు భావిస్తున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ ఇప్పుడు ఎటువంటి పరిస్థితిలో ఉన్నదో ఒకనాడు భారతీయ జనతా పార్టీ కూడా అటువంటి పరిస్థితి నెదుర్కొన్నదనేది ఒక విచిత్ర వాస్తవం. 2004లో ఉమాభారతి అగ్రనాయకులతో తీవ్రంగా విభేదించి, పార్టీ సమావేశం నుంచి ఎలా వాకౌట్ చేశారో గుర్తు చేసుకోండి. ఆ తిరుగుబాటు దృశ్యాన్ని ఆనాడు దేశ ప్రజలు అందరూ టెలివిజన్‌లో చూసి ఆశ్చర్యపోయారు. సార్వత్రక ఎన్నికల్లో బీజేపీ అనూహ్య పరాజయం పాలైన సందర్భమది. అంతర్గత విమర్శలు, దూషణలను నిలువరించలేని నిస్సహాయ స్థితిలోకి పార్టీ అగ్రనాయకులు జారి పోయారు. నేడు వింతగా ఉండవచ్చుగానీ మరొక వాస్తవాన్ని కూడా ప్రస్తావించక తప్పదు. 2012 ఉత్తరప్రదేశ్ శాసనసభా ఎన్నికలలో ప్రచారానికి నరేంద్ర మోదీని తీసుకురావడంలో అప్పుడు పార్టీ అధ్యక్షుడుగా ఉన్న నితిన్ గడ్కరీ విఫలమయ్యారు! మరింత ముఖ్యమైన విషయమేమిటంటే బీజేపీ హై కమాండ్ నిర్మాణం విశిష్టమైనది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పార్టీకి ఉన్న సంక్లిష్ట సంబంధమే ఆ ప్రత్యేకతకు ప్రాతిపదిక. 1998లో జస్వంత్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించాలని ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి నిర్ణయించారు. అయితే ఆరెస్సెస్ ఆ నిర్ణయాన్ని ఆమోదించలేదు. 2004లో పాకిస్థాన్ సృష్టికర్త మహమ్మద్ అలీ జిన్నాను ప్రశంసించినందుకు గాను బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అడ్వాణీ వైదొలగాలని ఆరెస్సెస్ పట్టుపట్టింది. అంతేకాకుండా 2014 సార్వత్రక ఎన్నికల్లో ప్రధానమంత్రి పదవికి బీజేపీ అభ్యర్థిగా అడ్వాణీని అంగీకరించేందుకు కూడా సంఘ్ ససేమిరా అంది. బీజేపీ వ్యవహారాల్లో ఆరెస్సెస్ నిర్వహిస్తున్న పాత్ర ప్రజాస్వామిక పద్ధతులకు విరుద్ధమైనది. బీజేపీ నేతలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్న సంఘ్ నాయకులు ఎవరూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వారు కాదు. అయినా వారు ఆ పార్టీ వ్యవహారాల్లో నిర్ణయాత్మక పాత్ర వహిస్తున్నారు. చిత్రమేమిటంటే ఆ పాత్ర ప్రజాస్వామ్యబద్ధమైనది కాకపోయినప్పటికీ బీజేపీలో జవాబుదారీతనానికి కారణమవుతోంది. వాజపేయి లాంటి సమున్నత నాయకుడు సైతం 2004 పరాజయం అనంతరం పార్టీ నాయకుడుగా కొనసాగలేకపోయారు. వాజపేయిని విడిచి ముందుకు వెళ్లాలని సంఘ్ నిర్ణయించడమే అందుకు కారణమని మరి చెప్పనవసరం లేదు. అయితే నరేంద్ర మోదీ%--%అమిత్ షాల హయాం వచ్చేటప్పటికీ సంఘ్ నాయకత్వం గతంలో వలే నిశ్చిత వైఖరితో వ్యవహరించడం లేదు. ఎన్నికలలో తిరుగులేని విజయాలు దక్కడంతో పాటు, తమ భావజాలానికి గుజరాత్ నాయకద్వయం ప్రజామోదాన్ని సాధిస్తుండడమే అందుకు కారణంగా చెప్పవచ్చు. ఆరెస్సెస్ నాయకత్వంతో పోలిస్తే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సంస్థాగత ఎన్నికల ద్వారా ఏర్పడ్డ అత్యున్నత నిర్ణాయక సంఘమే అయినా జవాబుదారీతనం దాని వ్యవహారశైలిలో కనిపించదు! గత రెండు సార్వత్రక ఎన్నికలలో చవిచూసిన ఘోర పరాజయాలు అంతర్గత మథనానికి, పార్టీ వ్యవస్థల్లో సమూల మార్పులకు దారితీసి ఉండవల్సింది. అలా జరగకపోగా 2019 ఓటమి అనంతరం రాహుల్ గాంధీ అధ్యక్ష పదవికి నాటకీయంగా రాజీనామా చేశారు.

# విశ్రాంత ఉపాధ్యాయురాలు

# గూడూరు సీతా మహాలక్ష్మికి విశ్రాంతి లేనే లేదు..

సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుడు మరియు కమ్యూనిస్టు అయిన గూడూరు అర్జునుడు బిడ్డగా పుట్టడం యాదృచ్ఛికం అయినా అది సీతా మహాలక్ష్మి గారి అదృష్టం. మగ పిల్లలు - ఆడపిల్లలు ఇద్దరూ కుటుంబ సంపద అంతే కాదు, సమాజ సంపద అని భావించే గొప్ప ఆచరణవాది అయిన తండ్రి అర్జునుడు గారు. బాల్యంలోనే చెట్లు ఎక్కడం, కోతి కొమ్మచ్చులు ఆడడం వంటి లిమగ పిల్లల ఆటలుని చెప్ప బడే ఆటలన్నీ స్వేచ్ఛగా ఆడుతూ పాడుతూ పెరిగిన బిడ్డ సీతా మహాలక్ష్మి. 10 సంవత్సరాల వయసుకు ముందు నుండే మహా ప్రస్తానం, గోర్కీ అమ్మ, రాహుల్ సాంకృత్యాయన్ రచనలు వంటి సామాజిక చైతన్యం కలిగిన సాహిత్యం ఇంటికి వచ్చిన కమ్యూనిస్టు నాయకుల మాటలలో , చర్చలలో వింటూ - చదువుతూ ఎదిగిన యువతి సీతా మహాలక్ష్మి గారు. 1980 లలో హేతువాద సంఘంలో మార్క్సిజం పట్ల గుడ్డి వ్యతిరేకతలను ఖండిస్తూ కత్తి పద్మారావు నాయకత్వంలో ఏర్పడిన హేతువాద సంఘంలో జిల్లా స్తాయి నాయకురాలుసీతా మహాలక్ష్మి గారు. వేలాది సంవత్సరాల శూద్ర- అతి శూద్ర అణచి వేతలకు వ్యతిరేకంగా వేసిన పొలికేక కారంచేడు. ఆ కారంచేడు వుద్యమంలో క్రియాశీల కార్యకర్తగా ఆమె పనిచేశారు. ఆ కారంచేడు వుద్యమంలో అరెస్టు కాబడిన కత్తి పద్మారావు తదితర నాయకుల ను నిర్బంధం నుండి విడుదల చేయాలని కోరుతూ ఆనాటి రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నాయకత్వం వహించిన ధీర వనిత సీతా మహాలక్ష్మి గారు. మార్క్స్ - అంబేద్కర్ల ఆలోచనలను స్వంతం చేసుకొనడం అంటే కులాంతర వివాహం చేసుకొనడమని ఆచరించి చూపినకుల నిర్మూలనా వాది ఆమె. సీతా మహాలక్ష్మి- రాజేంద్ర ప్రసాద్ ల కులాంతర పెళ్లిని బొజ్జా తారకం గారు చేశారు. కుల నిర్మూలనా పోరాట సమితి ప్రారంభ నాయకులలో ఒకరిగా వున్న వారు సీతా మహాలక్ష్మి- రాజేంద్ర ప్రసాద్ దంపతులు. విద్య అనే ఆయుధాన్ని చేపట్టమని బోధించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల ప్రాతిపదికగా ఉపాధ్యాయ వృత్తిని తన కార్య స్తానంగా చేసుకుని విద్యార్థులకు జ్ఞాన బోధ చేస్తూనే అనేక సంస్తలను- కార్యక్రమాలను చేపట్టిన మహిళ సీతా మహాలక్ష్మి గారు. తమ స్వంత బిడ్డలను చదివించి వారి కాళ్ళ మీద వారు నిలబడడమే గాక, ఇతరులకు సాయపడగలిగిన స్తితి కలిగించిన వారు సీతా మహాలక్ష్మి- రాజేంద్ర ప్రసాద్ దంపతులు. తామే కాకుండా తమ పిల్లలకు కూడా కులాంతర వివాహాలు చేసి ఈ

**( ఉపాధ్యాయ రిటైర్మెంటు శుభాకాంక్షలతో.. )**



వ్యవస్త మార్పు పట్ల అచంచల విశ్వాసాన్ని వ్యక్తం చేసిన వారు ఆ దంపతులు. ఉపాధ్యాయురాలుగా వుంటూనే చేసిన, చేస్తున్న కార్యక్రమాలు సీతా మహాలక్ష్మి గారి కార్య దక్షత- నిర్మాణ దక్షతకు నిదర్శనంగా వుంటాయి. చదువుల తల్లి మనదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలేని ఆదర్శంగా తీసుకుని, సావిత్రీ బాయి ఆశయాల కోసం సావిత్రీ బాయి ఫూలే ట్రస్టును స్తాపించిబీ ఆ సంస్త ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేశారు, చేస్తున్నారు. 15 సంవత్సరాల క్రితం అవయవదాన- శరీరదానాల పట్ల స్పృహ చాలా తక్కువ వున్న కాలంలో వాటిని ఒక ఉద్యమంగా చేపట్టి ఆమె కృషి ప్రారంభించారు, ఆ అవయవదాన ఉద్యమాలు తెలుగు నేలలో నేడు వేళ్ళు బలంగా వ్యాపించి చెట్లుగా ఎదగడంలో ఆమె పోసిన నారు- నీరు కీలక పాత్ర పోషించింది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వమే జీవన్ దాన్‌ని చేపట్టింది. ప్రభుత్వ ఆ నిర్ణయానికి ఆమె సంస్త చేసిన కృషి మూల కారణం అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈనాడు అనేక మంది పేద విద్యార్ధినీ- విద్యార్థులకు బాసటగా నిలిచివారిని చదివించడం, ప్రయోజకులను చేయడం చేస్తున్నారు. కొందరు పిల్లలను చదివించ డానికి %ూాసశీజ్‌% చేసుకుంటున్నారు. తన దగ్గరకు వచ్చిన యువతీ - యువకులకు కులాంతర వివాహాలు చేసుకోవడానికి ప్రోత్సహించడం దగ్గర వుండి పెళ్ళిళ్ళు చేయడం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు, సావిత్రీ బాయి ఫూలే నిజమైన వారసురాలిగా నిరూపించుకున్నారు సీతా మహాలక్ష్మి గారు.

నేటి మన అమానవీయ, దోపిడీ వ్యవస్త మార్పు కోసం మార్క్స్- అంబేద్కర్- ఫూలేల సిద్ధాంతాలు, బోధనలు చాలా అవసరమని భావించి లాల్ - నీల్ మైత్రి నేటి చారిత్రక అవసరం అని నమ్మి అందుకోసం కృషి చేస్తున్న నాయకురాలు సీతా మహాలక్ష్మి గారు. అంబేద్కర్ టి.వి, PARS రాజనీతి వుద్యమం తదితర కార్యక్రమాల్లో తల మునకలుగా వుంటున్నారు. తన జీతంలో ఎక్కువ భాగం తన కార్యక్రమాలకు తిరగడానికి ఖర్చు పెట్టడమే గాకబీ సహాయం చేయదగిన వారు అని భావించిన అనేక మందికి లేదనకుండా సాయం చేయడంలో సీతా మహాలక్ష్మి గారు ముందు వుంటూవున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అనేక వేల మంది పిల్లల ప్రేమాభిమానాలు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రగతిశీల వుద్యమాలు అన్నిటితో సంబంధాలు కలిగి వున్నారు. సీతామహాలక్ష్మి గారు నేడు విశ్రాంత ఉపాధ్యాయురాలు కాబోతున్నారు. అనేక మంది ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు రిటైర్ అయిన తర్వాత తమకు ఏమీ తోచడం లేదని, పొద్దు పోవడం లేదని నిత్యం వాపోతూ అనేక మానసిక రుగ్మతల పాలవుతున్నారు. కానీ ఎవరయితేసమాజం పట్ల, పీడిత ప్రజల పట్ల ప్రేమ- బాధ్యత కలిగి వుంటారోవారికి పై విధమైన మానసిక సమస్యలు లేక పోగా, నిత్య నూతనంగా వుంటూ, మాకు చేసే పనులకు సమయం చాలడం లేదని చెప్పడం చూస్తున్నాము. అలాటి సామాజిక వుద్యమ కారులు - వారు ఏ ప్రగతిశీల భావ ధారకు ప్రాతినిధ్యం వహించినప్పటికీ - నిత్య నూతనంగా వుంటున్నారు. అలాటి వారిలో సీనియర్ సిటిజన్లు అయిన వరవర రావు, హర గోపాల్, బి. విజయ భారతి, కత్తి పద్మారావు, రంగనాయకమ్మ, జి. రాములు,

అబ్దుల్ నూర్ బాషా, సి. భాస్కర రావు, జి. భార్గవ , వర్మ, నశీర్ అహమ్మద్, సవేర, కాటం నాగభూషణం, కొత్తపల్లి రవిబాబు, రాచపాలెం చంద్ర శేఖర రెడ్డి, సత్యనారాయణ, పెనుగొండ లక్ష్మీ నారాయణ, దివి కుమార్, రేకా చంద్ర శేఖర రావు, రేకా కృష్ణార్జున రావు, మార్క్ శంకర నారాయణ, బొజ్జా బిక్షమయ్య, బొర్రా గోవర్ధన్ , ఆకురాతి మురళీ కృష్ణ, రైల్ శక్తి కామేశ్వర రావుఇంకా ఎందరో మరెందరో సామాజిక ప్రగతి కోసం శ్రమిస్తున్న శ్రమ జీవులు వున్నారు, వారంతా మానసికంగా నిత్య యవ్వనులుగా వుంటున్నారు.

అలాగే !

గూడూరు సీతా మహా లక్ష్మి గారు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విశ్రాంతి తీసుకో బోతున్నారు తప్ప, వారికి సామాజిక ఉపాధ్యాయులుగా, సామాజిక బోధకులుగా విశ్రాంతి లేనే లేదు.

ఇప్పటి మీ కృషి ఆదర్శనీయం.

అయితే సామాజిక మార్పు కృషిలో సాధించ వలసిన దాంతో చూసినప్పుడు మన ప్రగతిశీల శక్తులు ఇంకా ఎన్నో రెట్లు చేయవలసింది వుంది. ఆత్మ సంతృప్తితో మిగిలి పోవడం వుద్యమ కారుల , విప్లవ కారుల లక్షణం కాదు, మీరు అలాటి ఆలోచనలకు దూరంగా వుండ గలరను విశ్వాసం వుంది. మన ఆశయాలు ఎంత వున్నతమయినవో, సాధన అంత కఠినమైనవి.

**కష్టాలను- ఇష్టంగా మార్చుకుని పోరాడగలిగిన పోరాట సివంగి సీతా మహాలక్ష్మి...**

**మీరు మరిన్ని విజయ సోపానాలు అధిరోహించాలి.**

**లాల్ సలామ్!**
**జై భీమ్ లు!**



**- రేకా చంద్ర శేఖర రావు**
**లాల్ - నీల్ మైత్రీ వుద్యమ కార్యకర్త.**
**9502 181 485.**

# రాష్ట్ర సమైక్యతపై గొడ్డలి వేటు

అధికార బలంతో ఏపీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు మూడు ప్రాంతాల్లో నాటుతున్న విష బీజాలు, చేస్తున్న అబద్ధపు ప్రచారం రాష్ట్ర సమైక్యతకు గొడ్డలి వేటుగా మారతాయన్న భయాందోళనలు మేధావులు, ఆలోచనాపరుల మెదళ్ళను దొలిచేస్తున్నాయి. తాను పట్టిన మూడు రాజధానుల పంతాన్ని నెగ్గించుకునేందుకు ఏకంగా రాష్ట్ర రాజధాని అమరావతినే బలిపీఠంపై పెట్టారు. రాజధాని కొరకు భూములు ఇచ్చిన రైతులు 1020 రోజులు నుంచి ఉద్యమిస్తున్నా, అన్ని విపక్ష పార్టీలు రైతు ఉద్యమానికి మద్దతు తెలిపినా, అత్యున్నత న్యాయస్థానం రాజధాని అమరావతి మార్పు చేసే అధికారం శాసనసభకు లేదని చెప్పినా వినేందుకు కానీ, సమీక్షించుకునేందుకు కానీ సి.యం. సిద్ధంగా లేరు. ఏ అర్ధరాత్రి కలగన్నారో ఏమో మంత్రులను కానీ, సిఆర్‌డిఏ ఒప్పందంలో ఉన్న రైతులతో కానీ, ప్రతిపక్ష పార్టీలతో కానీ సంప్రదింపులు చేయకుండా తనద్కెన 'మూడు ముక్కల' పంతాన్ని 2019 డిసెంబర్ 17న అసెంబ్లీలో ప్రకటించారు. దీనికి వికేంద్రీకరణ ముసుగు తొడిగారు. నాటి నుంచి రాష్ట్రం రగులుతూనే ఉంది. ఒక ప్రక్క భూములు ఇచ్చిన రైతులు రోడ్లపాలయ్యారు. రాజధాని లేకపోవటంతో ప్రజలు, మేధావులు కలత చెందారు. అమరావతిని 'కల్లోలిత' ప్రాంతం చేసి అల్లకల్లోలం చేశారు. ఇంత చేసినా అమరావతి ఉద్యమ బాలుడు ఆగలేదు. గత ఏడాది నవంబర్ ఒకటో తేదీ నుండి డిసెంబర్ 17వ తేదీ వరకు దాదాపు 450 కిలోమీటర్ల దూరం న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్ర నిర్వహిస్తే, ఏకైక రాజధాని అమరావతి నినాదానికి మూడు ప్రాంతాల ప్రజలు నీరాజనాలు పట్టారు. ఇప్పుడు మళ్ళీ, న్యాయస్థానాన్ని మాయచేసి, 'మూడు ముక్కల' ఆట తిరిగి మొదలుపెట్టడంతో, అమరావతి రైతులు మరోమారు అరసవల్లి వరకు రెండో విడత పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ పాదయాత్ర ఎదిగితే తన పరిపాలన పగ్గాలు చేజారతాయోమోనని భయపడి మూడు ప్రాంతాల్లో విష బీజాలు నాటేందుకు జగన్ ఉపక్రమించారు. రౌండ్ టేబుల్ మీటింగులతో దుష్ప్రచారం వేగం చేశారు. పాదయాత్రను రెచ్చగొట్టేలా 'ఎగరేసి నరుకుతాం' అంటూ ఫ్లెక్సీలు కట్టారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ఒక ప్రాంతంపై మరో ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి వ్యాఖ్యలు చేయించడం రాష్ట్రానికి క్షేమమా? అభివృద్ధిని అభివృద్ధిగా చూడటం, అన్ని ప్రాంతాలకు వెలుగు ప్రసరింపజేయడం ప్రభుత్వాల బాధ్యత కాదా? ఒక ప్రాంతంలో నిర్మించిన రాజధానిని, గత ప్రభుత్వం మూడేళ్ళు, ప్రస్తుత ప్రభుత్వం మూడున్నరేళ్ళు పాలన జరిగాక విభజించి మరో రెండు ప్రాంతాలకు తరలిస్తామన్న వైఖరి రాష్ట్ర సమైక్యతకు గొడ్డలి వేటు. ఇలా



అనుకుంటే, రాయలసీమలో కియా మోటార్స్‌ను, విశాఖ ఉక్కు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, రైల్వే జోన్ ఇలా అన్నీ వివాదాస్పదమే అవుతాయి. అమరావతిపై జగన్ రాజకీయాన్ని కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాలు, నెల్లూరు జిల్లాల మధ్యాంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించరు. ఇప్పటికీ ప్రత్యేక రాయలసీమ స్వరం వినబడుతూనే ఉంది. దీనికి తోడు మధ్యాంధ్ర స్వరం కూడా గర్జిస్తే, విభజింపబడ్డ ఆంధ్రప్రదేశ్ మరిన్ని ముక్కలవుతుంది. అటువంటి పరిస్థితిని పాలకులు తీసుకురావడం సరికాదు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




జన్నారం, అక్టోబర్ 07, ప్రజాపాలన: మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత బాలుర పాఠశాల 1995-96 పదవ తరగతి విద్యార్థుల బృందం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత బాలుర పాఠశాలలో 1995 96 కలిసి చదివిన విద్యార్థులు విద్యార్థినిలు ఒకచోట చేరి అలనాటి మరపురాని సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని బృందానికి బోధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు వారిని పిలిచి సన్మానించారు. మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం పూర్వజన్మలో చేసుకున్న భాగ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యం గా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కార్యక్రమాలు..: ఎమ్మెల్యే డా.సంజయ్.



జగిత్యాల, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): ఆరోగ్య తెలంగాణ లక్ష్యం గా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కార్యక్రమాలనని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన 17మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అందజేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఇప్పటి వరకు 11 లక్షలకు పైగా వైద్యం అందించడం జరిగింది అని అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ లో గతంలో కంటే అధిక వ్యాధులను నేడు చికిత్స చేస్తున్నామని అన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, కౌన్సిలర్ కోరే గంగ మల్లు, ఎఫ్ సిఎస్ డైరెక్టర్ అరుముళ్ల పవన్, నాయకులు తిరుమల య్య, నాచుపల్లి రెడ్డి, కొల గానీ సత్యం, అంజయ్య గౌడ్, శ్రీనివాస్, కోటేశ్వర రావు, వంశీ బాబు, మనోహర్ రావు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూర్ భాష (దూదేకుల) సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు



జగిత్యాల, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ నూర్ భాష (దూదేకుల) సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నపట్టణ నూర్భాష సంక్షేమ సంఘ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూర్భాష సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ మరియు నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయమును దర్శించిన జడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయమును జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని ప్రతి గ్రామంలో బతకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి వర్షం కూడా లెక్కచేయకుండా అందంగా అలంకరించిన బతుకమ్మ ను తీసుకొని వందలాది మహిళను తరలివచ్చారు ఉత్సాహంగా ఆడి పాడారు రంగురంగుల పూలను ముద్దుగా అమర్చి చిన్న పెద్ద తేడా లేకుండా బతకమ్మ ఆడారు అనంతరం గంగమ్మ గుడి లోకి చేర్చాలి ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# వికలాంగులకు పెన్షన్ 10వేలకు పెంపు, ఉచిత విద్యుత్ సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

### యక్సేస్బల్ ఇండియా క్యాంపెయిన్ ప్రచారం కోసమేనా..?
### 2017 మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ ను పటిష్టంగా అమలు చేయాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి: వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంపు, ఉచిత విద్యుత్ సాధన, 2017మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ అమలు కోసం రాష్ట్ర వ్యాపితగా ఉద్యమాలు చేస్తామని ఎంపీఆర్టి జిల్లా కార్యదర్శి జేర్కోని రాజు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కం పల్లి గ్రామంలో కట్టేల వేంకటేశ్ అధ్యక్షతన ఈ రోజు జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి 2015 లో సామూహిక ప్రాంతాల న్నీ అవరోధారహితంగా మర్చుత మని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసిందని అన్నారు. ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో కేవలం 4.83 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కాలపరిమితి ముగిసిన వికలాంగులకు సర్టిఫికేట్ పొందినప్పటి నుండి ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, రజకులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.వికలాంగులకు ఉచిత విద్యుత్ పథకం సాధన కోసం ఉ ద్యమం చేస్తామని హెచ్చరించారు. గడిచిన 8ఎండ్ల కాలంలో 12లక్షల ఆసరా పింఛన్లు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినారు. తక్షణమే ప్రభుత్వం రద్దు చేసిన ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2017మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ ను పటిష్టంగా అమలు చేయాల ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మానసిక ఆరోగ్య అథారిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో వికలాంగులకు వేధింపులకు గురవుతున్నారు. శారీరక వైకల్యం పేరుతో వికలాంగులను ఎత్తి పొడుస్తున్నారు రాష్ట్రంలో రేషన్ కార్డు లేని ప్రతి వికలాంగులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. త్రీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవేన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. %ఔనూ% లెక్కల ప్రకారం 10-20శాతం మంది వినికిడి సమస్యలతో బాధపడుతున్న ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాపితంగా 15.5కోట్ల మంది తీవ్రమైన ఆకలి సమస్యల్లో చిక్కుకున్నారనీ ఆక్స్ఫామ్ నివేదిక వెల్లడించిందనీ అన్నారు. ప్రతి నిమిషానికి 11మంది ఆకలితో మరణిస్తున్నారనీ తెలిపారు. పౌష్టిక ఆహారలోపం ప్రజలందరికీ అందించడంలో పాలకులు విఫలం చెందినరని విమర్శించారు. వికలాంగులలో 9 శాతం మంది మాత్రమే మాధ్యమిక విద్యా పూర్తి చేస్తున్నారు. 40శాతం లోపు స్కూల్ లలో మాత్రమే ర్యాంపులు ఉన్నాయని అన్నారు. 17శాతం పాఠశాలల్లో వికలాంగులు వినియోగించుకునే విధంగా టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయి. వికలాంగుల పిల్లలకు విద్యా ప్రత్యామ్నాయాలపై పాలకులకు చిత్తశుద్ధి లేదు న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వికలాంగులను విద్యకు దూరం చేసే విధంగా ఉ ందని అన్నారు. వినికిడి లోపం నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో వినికిడి పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. మిషన్ వాత్సల్య పేరుతో బాలబాలికల సంరక్షణ పథకాలను కేంద్ర ప్రభుత్వం విలీనం చేయాలని ప్రయత్నం చేస్తున్నదాని విమర్శించారు ప్రభుత్వ నిర్ణయం మహిళలు, వికలాంగులు, బాలబాలికల సంరక్షణ ప్రమాదంలో పడుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వికలాంగుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగుల స్టడీ సర్కిల్ ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో స్టడీ సర్కిల్ ఎర్పాటు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. 21రకాల వైకల్యాల వారికి వైకల్య ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 6ఎండ్లు అవుతుందని అమలులో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడం వల్ల వికలాంగులు రిజర్వేషన్స్ దక్కకుండా పోతాయని అన్నారు. రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఉ ద్యమం చేస్తామని హెచ్చరించారు. 40శాతం వైకల్యం కలిగిన వికలాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులని 2016 %ాౌణ% చట్టం చెపుతుంటే రాష్ట్రంలో ఆర్టీసీ అధికారులు మాత్రం బదిరులు, మానసిక వికలాంగులు, అంధులకు 100శాతం వైకల్యం ఉంటేనే రాయితీ బస్ పాస్లు ఇస్తామని అధికారులు చెప్పడం సరైంది కాదన్నారు. షరతులు లేకుండా వికలాంగులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో రైల్వే ఆన్లైన్ పాసుల కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్షం చేస్తున్నారని అన్నారు పేదలపై బరాలు వేస్తు సంపన్నులకు రాయితీలు ఇస్తున్నారని అన్నారు. వికలాంగులను అవమానపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు జీవో వచ్చిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీ ఎనుకోవడం జరిగింది గ్రామ ఎంపీ ఆర్డీ అధ్యక్షులు బోడ్డు వెంకట్ రెడ్డి ప్రదాన కార్యదర్శి కావలి ఎల్లయ్య ఉపాధ్యక్షులు పుల పాపయ్య ప్రచార కార్యదర్శి పుల శివాని సహయ్య కార్యదర్శి పద్మ కోశాదికారి వెంకటేష్ కమిటీ సభ్యులుగా రవి ఉమాదేవి బాల్ రాజ్ ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి



జన్నారం, అక్టోబర్ 02, ప్రజాపాలన: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని అయా గ్రామ ప్రజలు, పటేళ్లు, సార్ మేడిలు, మహిళలు, విద్యార్థి ఉద్యోగ సంఘ నాయకులు, వివిధ ఆదివాసి సంఘాలు, తుడుం దెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఇట్యాల కిషన్ వినతి పత్రం అందించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ చట్టంలో లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసులు సాగు చేసుకున్న పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. పేసా 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జీవో ఎంఎస్ నెంబర్ మూడు ను యధావిధిగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ లేని గిరిజన గ్రామాలను ఏజెన్సీ గిరిజన గ్రామాలుగా గుర్తించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అర్ఎస్ కాళీ, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వసంత్, రాయి సెంటర్ ఉ పరమేడి మండాడి జంగు పటేల్, ఆత్రం రాంషా మండల సార్ మేడి జిల్లా మహిళా అధ్యక్షురాలు మనసుకుల్ల సుశీల, తుడుందెబ్బ మండల కార్యదర్శి మడావి నాగార్జున్, ఆత్రం బొద్దు పటేల్, తురుముజు, ఆత్రం కీర్తన రావు, ఆదివాసి సేన మండల అధ్యక్షుడు దుర్వా యశ్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా శిక్షించాలి

**సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క**

**వీలైనంత త్వరగా అరాచకానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకోవాలి**



బోనకల్, అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: రాజకీయ కక్షల కోసం పంటలను పీకటం, మూగ జీవాలను ఇబ్బంది పెట్టడం, ఆటోలను తగలబెట్టమంటం చేష్టలు మంచి పరిణామం కాదని మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో బోలం రమణ అనే రైతుకు సంబంధించిన మిరప తోటను తమ పార్టీ నుండి వేరే పార్టీకి మారారు అన్న కక్షతో వేసిన పంటలు పీకి వెయ్యగా శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ రాజకీయ కారణాల వల్ల పంటలను నాశనం చేయడం, కుటుంబం గడవడానికి ఆదాయం కల్పించే ఆటోలను తగలబడటం ఇటువంటి దుర్మార్గపు చేష్టలు సరైనవి కావున్నారు. రాజకీయంగా ఎదురుకోవడానికి సిద్ధపడి ఉండాలే తప్ప వ్యక్తిగతంగా నష్టం కలిగించడం ప్రజాశ్రేషయకు మంచిది కాదన్నారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిన ఎంతటి వారైనా సరే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని బోనకల్ ఎస్సై ను ఆదేశించారు. ఆరు నెలల క్రితం దుండగులు ఆటో తగలబెట్టిన కేసు విషయం గురించి వాకబుచేస్తూ వీలైనంత త్వరలో అరాచకానికి పాల్పడిన నిందితులను పట్టుకోవాలని సూచించారు. రాపల్లి గ్రామంలో వరుసగా జరుగుతున్న పరిణామాలను చూస్తే రాజకీయంగా ఎదురుకోలేని కొందరు ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతునారన్నారు. గ్రామంలోని ప్రజలు విన్నవించిన సమస్యల గురించి త్వరలో మరలా పర్యటించి సమస్యల పరిష్కార దిశగా అడుగులేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, తోట చలపతిరావు, ఎస్సై తేజావత్ కవిత, గ్రామ రైతులు, రాపల్లి ప్రజలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా పాలన:ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గత కొన్ని రోజుల క్రితం గొందిగూడెం గ్రామ పంచాయతీ ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ భర్త కొమరం నరసింహారావు గత కొన్ని రోజుల క్రితం డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మరణించగా వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అంతేకాకుండా వారి కుటుంబాలను టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అనునిత్యం అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంచుగట్ల వీరభద్రం, పినపాక నియోజకవర్గం ఎస్సీ విభాగం అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, కన్నెబొయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, అక్టోబర్ 7 (ప్రజాపాలన ప్రతినిధి): దసరా పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతావత్ సుభాష్ నాయక్ కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి వరికల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు రాధాక్రిష్ణ, శ్రీరామోజు శంకర్ చారి, డాక్టర్ బండారి శ్రీనివాస్, తండా శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



మధిర రూరల్ అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గం పరిధిలో పలు శుభకార్యాలు పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు కెవిఆర్ హాస్పిటల్ అధినేత కోటా రాంబాబు పాల్గొని మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ కాలనీ నందు కంభంపాటి శ్రీనివాస్, శ్రీలత ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో వెంపటి సందీప్ కుమారుడు విశాల్ అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయుష్ తో ఉండాలని వధూవరులను శుభాకాంక్షలు తెలుపు ఆ చిన్నారి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు సన్మానం




మధిర అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ పీనల్ కోడ్ ఏర్పాటై నేటికీ 162 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇండియన్ పీనల్ కోడ్ ని అమలుపరుస్తున్న పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ లిమురళిలి ని, మరియు టౌన్ ఎస్ఐ లిసతీష్లి గారిని ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా లిలయన్స్ క్లబ్లి అధ్యక్షులు చారుగుండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియన్ పీనల్ కోడ్ ఆవిర్భవించి 162 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన పీనల్ కోడ్గా ఉటంకిస్తూ మన భారతదేశం నుంచి విడిపోయిన పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలు, శ్రీలంక మరికొన్ని దేశాలు కూడా మన కోడ్ని ఆధారంగా చేసుకుని వారు కూడా కోడ్ తయారు చేసుకోవటం జరిగిందని చెప్పినారు. ఈ కార్యక్రమంలో లిలయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్డ్లి అధ్యక్షులు చారుగుండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు, ఉపాధ్యక్షులు కోనా ధని కుమార్, ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), సహాయ కార్యదర్శి మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారుగుండ్ల లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |


## నూతనంగా ఏర్పడ్డ చేపలు సొసైటీ అధ్యక్షుడు కార్యదర్శి అభినందించిన జడ్పీ చైర్మన్



మధిర రూరల్ అక్టోబర్7 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో వంగవీడు గ్రామ చేపల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులను అభినందించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజవంగవీటి గ్రామంలో ఇటీవల జరిగిన చేపల సొసైటీ ఎన్నికల్లో గెలుపొందినటువంటి అధ్యక్షులు దర్సి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బనోత్ బంగి, సెక్రెటరీ ధారావత్ లాలు మరియు డైరెక్టర్లు గ్రామ టిఆర్ఎస్ నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారిని కమల్ రాజు శాలువాలతో సత్కరించారు శుభాకాంక్షలు తెలిపిన నూతన అధ్యక్షుల్ను కార్యదర్శి. ఈ సందర్భంగ్గా నూతన అధ్యక్షుల్ను మాట్లాడుతూ మాకు ఇచ్చిన బాధ్యతను అందర్నీ కలుపుకుంటూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలుని అందరికీ అందేటట్టుగా ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుల్ను వీరారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకుల్ను ప్రజ్ఞా ప్రతినిధులుపాల్గొన్నారు

## దళిత మోర్చా నాయకుడి కుటుంబ వేడుకకు హాజరైన బిజెపి నాయకులు



బోనకల్, అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలో రావినూతల గ్రామంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్ సోదరుడి వివాహ వేడుకకు బిజెపి నాయకులు హాజరయ్యారు. ముందుగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక నాయకులు నూతన వధూవరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత బీపీ నాయక్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగయ్య, మండల యువమోర్చా అధ్యక్షులు కాలాసాని పరశురాం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు, జిల్లా నాయకులు సైదేశ్వర రావు, బానోత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకం ద్వారా మంజూరైన సెంట్రింగ్ యూనిట్ ప్రారంభం



ఎర్రుపాలెం అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి ఎరుపాలెం మండల పరిధిలోని శుక్రవారం నాడు బనిగండ్లపాడు గ్రామానికి చెందిన రామాల వసంత్ దళిత బంధు కు ఎంపికై బనిగండ్లపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి సెంట్రింగ్ యూనిట్ ను ఎంపీడీవో బి. శ్రీనివాస్, సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలను జాగ్రత్తగా వినియోగించుకుని వారి కుటుంబాల్లో ఆనందం జీవితం నడపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, ఉప సర్పంచ్ రామకృష్ణ, యన్నం పిచ్చి రెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, మేమిరెడ్డి వెంకట్ రెడ్డి, దాసరి మోక్షం, ఏసు దానం తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ ఎమ్.పి.పి , ఉపసర్పంచ్



బోనకల్, అక్టోబర్ 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని బోనకల్ మండల వైస్.ఎమ్.పి.పి గుగులోత్ రమేష్, గ్రామ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుగులోత్ రమేష్ మాట్లాడుతూ దేవినవరాత్రుల సందర్భంగా గ్రామంలో భక్తులందరూ ఎంతో భక్తిశ్రద్దలతో దుర్గామాత పూజలలో పాల్గొని బతుకమ్మలు, కోలాటం ఆడి అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారనీ కొని ఆడారు. అదేవిధంగా జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రోజులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారనీ అదే విజయదశమి ఇదే విజయదశమి అని తెలియజేశారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ బతుకమ్మ పండుగన అని నవరాత్రి, శరన్నవరాత్రి అని అన్నారు. ఇంతగొప్పగా ఉత్సవాన్ని నిర్వహిస్తున్న కమిటీవారికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు గఫూర్, పోటు వెంకటేశ్వర్లు,బాణోత్ మురళి కమిటీ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు,ఉపేందర్, రాము, నవీన్, సాయి నాయుడు,మరీదు ఉపేందర్,ఉపేందర్,పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయ చతుర్థ వార్షికోత్సవం



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజా పాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని న్యూ గాంధీ గంజ్ లో గల శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయం పునః నిర్మాణ చతుర్థ వార్షికోత్సవాన్ని ఆలయ ధర్మకర్త పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శివపార్వతులకు హెూమం కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగింది. ఉదయం 5 గంటల నుండి ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం1 గంట వరకు కొనసాగింది. మహా అన్నదానంతో ముగింపు అయ్యింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తిలకించడానికి వికారాబాద్ పట్టణం నుండి భారీ ఎత్తున ప్రజలు హాజరు కావడం జరిగింది. శివపార్వతుల కళ్యాణం లో పాల్గొన్న భక్తులు ఆ దేవ దేవుని ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, రఘువీరా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జైదుపల్లి మురళి, వేణుగోపాల్ రెడ్డి, చందర్ నాయక్, రమేష్ గౌడ్, మోముల రాజ్ కుమార్, రెడ్యానాయక్, అనంత్ రెడ్డి, సదానంద రెడ్డి, నాగేష్ గుప్తా, మల్లారెడ్డి, అనంత్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు. ప్రభాకర్ రెడ్డి రామకృష్ణారెడ్డి,కృష్ణ, నరసింహులు, మిర్యాణం సురేందర్,వినోద్,టీ,విజయ్ కుమార్, గొల్ల నాగేష్, బాలకృష్ణ, వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, బిజిలి రాహుల్, సత్యం, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## దళిత బంధు పథకం దేశానికి దిక్సూచి

**కోటమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య**



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజా పాలన : దళిత బంధు పథకం దేశానికే దిక్సూచి అని కోటమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య కొనియాడారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామానికి చెందిన కావలి నర్సిములుకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన షిఫ్ట్ డిజైర్ కారును వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి పథకం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఒకే సారి 10 లక్షల రూపాయలు ఇవ్వడం చాలా సంతోషమని ప్రశంసించారు. లబ్ధి పొందిన లబ్ధిదారులు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల భారతీయ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి బి రాచయ్య, మాజీ ఉపసర్పంచ్ జె.అశోక్, వార్డు మెంబర్ జైహింద్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తహసీన్, ఖదీర్, సంపత్, నర్సింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం ఆదిదంపతుల కళ్యాణ ఉత్సవం



వికారాబాద్ బ్యూరో 07 అక్టోబర్ ప్రజాపాలన : లోక కళ్యాణార్థం ఆది దంపతుల కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించామని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయం వ్యవస్థాపకుడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని న్యూ గాంధీ గంజ్ సమీపములోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయం పునఃనిర్మిత చతుర్థ వార్షికోత్సవాన్ని అర్ధ సుధాకర్ రెడ్డి పుణ్యదంపతులు ఆదిదంపతుల కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శుభకృత్ నామ సంవత్సర అశ్వయుజ శుద్ధ ద్వాదశి శుక్రవారం అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ధ్వజారోహణ, 6 గంటలకు అఖండ దీపారాధన గణపతి పూజ పుణ్యాహచనం సర్వతో భద్ర మండల నాందీ సమారాధనం పంచాచార్య సవగ్రహ పూజ రుద్రాభిషేకం ఉదయం 9 గంటలకు గణపతి హెూమం రుద్ర హెూమం పూర్ణాహుతి 11 గంటలకు ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కితకిటలాడింది. ఆలయంలో భక్తి భావం ఉప్పొంగే విధంగా వేదమంత్రోచ్ఛారణలతో ప్రతిధ్వనించింది. రుద్రాభిషేకంలో నమ్మకము చమకము శ్రీ సూక్తము పురుష సూక్తం వంటి వేదమంత్రాలతో వేద బ్రాహ్మణోత్తములు ముక్తకంఠంతో ఉచ్చరించారు. అనంతరం నారాయణ సేవ ( మహాన్న దానం )లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పూజలు చేసిన జోనల్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి..



తల్లాడ, అక్టోబర్ 7 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ పట్టణంలోని యాచవరపు బజారు(రెడ్డీస్) లో బతుకమ్మ సంబరాలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారితో పాటు బతుకమ్మలను వినూత్న రీతిలో హంస వాహనంపై ఊరేగించారు. హంస వాహనం కొత్తదనంలో ఉండటంతో చూపరులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యాచవరపు వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, జోష్ణ, కవిత, శైలు, శ్రీలత, సిరి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు..



తల్లాడ, అక్టోబర్ 7 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలో రెడ్డిగూడెం, కొత్త వెంకటగిరిలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జై హేమంత్ కుమార్, డా. రవి కుమార్, శాస్త్రవేత్త డా. టి.కిరణ్ బాబు, వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, ఉద్యానశాఖ అధికారి మీనాక్షి శుక్రవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మిరప, పత్తి, వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నాగుల్ మీరా, గురుమూర్తి, రైతులు పాల్గొన్నారు.

# పీలారం గ్రామంలో బహుజనులపై దాడులు ఇంకెన్నాళ్లు..?

### వర్గ పోరుకు ఆజ్యం పోస్తున్న ప్రజాప్రతినిధి
### దసరా పండుగ రోజు బహుజనులపై విచక్షణ రహితంగా దాడులు
### గ్రామ ప్రథమ పౌరురాలు దళిత సర్పంచుకు తీవ్ర అవమానం



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజాపాలన : ఆయన చెప్పిందే వేదం, లేదంటే దాడులే. కులాల పేరుతో గొడవలకు ఆజ్యం పోస్తూ గ్రామ వాతావరణాన్ని ఐక్యతను దెబ్బతీస్తున్న ప్రజా ప్రతినిధి. పోలీసులకు ఫిర్యాదు చేసిన పీలారం గ్రామస్థులు. పీలారం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మహిపాల్ రెడ్డి ఆయన వర్గం వ్యక్తులు కులాల పేరుతో మాపై దాడులకు దిగుతున్నారని బహుజనులు చాకలి మల్లయ్య కుమ్మరి అనంతయ్య కుమ్మరి మహేందర్ కుమ్మరి బుడ్డయ్య కుమ్మరి రవి కుమ్మరి లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. దసరా పండుగ రోజు అయిన గత బుధవారం రాత్రి అకారణంగా మా ఇండ్ల పైకి వచ్చి దాడులు చేశారని బాధితులు గురువారం వికారాబాద్ పట్టణ సీఐ టంగుటూరి శ్రీనుకు ఫిర్యాదు చేశారు. పీలారం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి మహిపాల్ రెడ్డి అనుచరులు పోలీసు రాంరెడ్డి, ఆదొండ వెంకట్ రాంరెడ్డి, ఆదొండ సత్తిరెడ్డి, ఆదొండ సంతోష్ రెడ్డి, ఉపసర్పంచ్ షకీల్ పాష, పాషలతో కలిసి అకారణంగా మా ఇండ్ల పైకి వచ్చి దాడులు చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. మహిళలపై సైతం అసభ్యంగా ప్రవర్తించారని తెలిపారు. బహుజనులపై దాడులు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ పట్టణ సిఐ టంగుటూరి శ్రీనుకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ముఖ్యంగా హత్యాయత్నం చేసే ఉద్దేశంతో రాడ్లు కర్రలతో దాడులు చేయడం అమానవీయమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడుల్లో బాధితులైన చాకలి మల్లయ్యకు నాలుగు కుట్లు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీలారం గ్రామంలో మహిపాల్ రెడ్డి వర్గీయుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి వారి నుంచి మా ప్రాణాలు కాపాడాలని సిఐకి ఫిర్యాదు చేయడం జరిగింది. దసరా ఉత్సవాలలో భాగంగా జంబిని తేవడానికి వెళ్లే క్రమంలో గ్రామ ప్రథమ పౌరురాలు దళిత సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నరసింహులును చిన్నచూపు చూస్తూ ఉత్సవానికి రానివ్వలేదని సర్పంచ్ భర్త కొంపల్లి నర్సింలు ఆరోపించారు. గ్రామానికి సంబంధించిన ఏ ఉత్సవాన్ని అయినా గ్రామ ప్రథమ పౌరురాలు ఆధ్వర్యంలో ఘనంగా ఐకమత్యంగా నిర్వహిస్తారని అన్నారు. రాజకీయ కక్షతో తన ఉనికి ఎక్కడ దెబ్బతింటుందోనని భయపడి ఇలాంటి చేష్టలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం అన్ని వర్గాలకు రాజకీయ పదవులు లభించాలనే ఉద్దేశంతో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. రిజర్వేషన్ల ప్రకారం పీలారం గ్రామానికి ఎస్సీ కోటాలో సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగిందని వివరించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పిలారం గ్రామ సర్పంచ్ కొంపల్లి భారతమ్మ నరసింహులు దసరా ఉత్సవాలలో పాల్గొననీయకుండా దూరంగా ఉంచడం సిగ్గుచేటని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు సమన్వయంతో ప్రతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకునేలా కృషి చేస్తే బాగుంటుందని ఆశిద్దాం.

## శాంతియుతంగా జరిగిన దసరా ఉత్సవాలు

**మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజాపాలన : దసరా శరన్నవరాత్రులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతియుతంగా జరుపుకోవడం అభినందనీయమని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి గ్రామంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలంపల్లిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో దసరా నవరాత్రులు ముగించుకొని తిరుగు ప్రయాణమై అనంతగిరిపల్లి గ్రామం మీదుగా వెళ్తూ భక్తులందరినీ ఆశీర్వదించుకుంటూ అనంతగిరి పుణ్య క్షేత్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రెడ్యానాయక్, ఇతర నాయకులు, అనంతగిరి పుణ్యక్షేత్ర అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆళ్ళపాడు గ్రామంలో ముమ్మరంగా డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**గ్రామంలో పరిసరాలను తనిఖీ చేసిన ఎంపీడీవో, సర్పంచ్**



బోనకల్ ,అక్టోబర్ 7 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎంపీడీవో వేణుమాధవ్ గ్రామంలో ఇళ్లను పరిసరాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ, మలేరియా దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షా కాల సీజనల్ వ్యాధుల పట్ల ముందు జాగ్రత్తలతో ఇళ్లల్లో ఉన్నటువంటి పాత టైర్లు, కొబ్బరి బోండాలు, నీటిసంపు లపై ఉన్న తొట్లను పరిశీలించారు. అనంతరం వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. పరిశ్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనియెడల ఆరోగ్య పరిస్థితులు క్షీణిస్తాయని ఎంపీడీవో వేణుమాధవ్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో తనిఖీలు చేయడం వలన గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉంటారని ఇటువంటి కార్యక్రమం చేయడం మంచిదని సర్పంచ్ మర్రి తిరుపతిరావు కొనియాడారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరని తనికి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురామ్, అంగన్వాడీ టీచర్ పద్మ, గౌరమ్మ, హుస్సేన్ బీ, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ షేదాబి, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి, పంచాయతీ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా కనకదుర్గమ్మ ఊరేగింపు..



తల్లాడ, అక్టోబర్ 7 (ప్రజాపాలన న్యూస్):దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కనకదుర్గమ్మ అమ్మవారిని తల్లాడ పట్టణంలో ఊరేగించారు. చివరిరోజు ఆలయ కమిటీ ఛైర్మన్ పస్తం రంగారావు (గురుస్వామి) ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో భారీర్యాలీ నిర్వహించారు. ఆంధ్రా నుంచి వచ్చిన వివిధ కళాకారుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ కే ఈసుబ్, ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, నంబూరు మోహన్ రావు, భూమా ప్రసాదు, పస్తం మద్దిరామయ్య, గుండ్ల సురేష్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఎం పార్టీలో చేరిక



బోనకల్, అక్టోబర్ ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం పార్టీలోకి కుక్కల పుల్లయ్య వారి కుటుంబ సభ్యులు శుక్రవారం సిపిఎం సీనియర్ నాయకులు సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉమ్మనేని రవి, సిపిఎం సీనియర్ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, వల్లంకొండ సురేష్ సిపిఎం శాఖ కార్యదర్శిలు నల్లమోతు వాణి, వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు, సమక్షంలో శుక్రవారం పార్టీ కండవాలు కప్పి సిపిఎం పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గోవిందపురం గ్రామంలో సిపిఎం పార్టీ నిరంతరం పేదల సమస్యలకు పరిష్కారం కోసం నీతిగా నిజాయితీగా పనిచేస్తుందనీ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నారనీ అన్నారు. అనంతరం సిపిఎం పార్టీలో చేరిన కుక్కల పుల్లయ్య మాట్లాడుతూ సిపిఎం చేసే పోరాటాలకు ఆకర్షణైనానని నీతిగా నిజాయితీగా పనిచేస్తుందని గ్రహించి నేను మా కుటుంబ సభ్యులు అందరం కలిసి సిపిఎం పార్టీలో చేరడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కళ్యాణపు కళ్యాణపు శ్రీనివాసరావు, కళ్యాణపు బుచ్చయ్య, పుచ్చకాయల వలరాజు, మంద మదర్, కన్నె పోగు వెంకటేష్, మర్రి వెంకటేష్ ,డివైఎఫ్ఐ మాజీ నాయకులు తమ్మారపు లక్ష్మణ్, కొత్తపల్లి రమేష్, నల్లమోతు నాగేశ్వరరావు , ఏసుపోగు బాబు, కన్నెపొగు బాబు, మంద రూబేను తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజాపాలన : గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్య, విద్యుత్, రవాణా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 14 పరీక్ష కేంద్రాల్లో 4857 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా పరీక్ష నిర్వహించే సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని.. అదేవిధంగా టెక్నికల్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో టాయిలెట్స్, త్రాగునీరు, ఫర్నిచర్ సమకూర్చాలని కలెక్టర్ సూచించారు. పరీక్షకు హాజరయ్యే మహిళా అభ్యర్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. వాష్ రూమ్ కు వెళ్లే దారులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను అమర్చాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ ద్వారా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తీసుకువచ్చే లగేజ్ ని భద్రపరిచేందుకు ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యం నిమిత్తం రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ఎన్టీఆర్ చౌరస్తా లాంటి స్థలాల్లో బస్సుల ఏర్పాటు చేయాలని వికారాబాద్ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఇన్చార్జి డిఆర్ఓ, వికారాబాద్ ఆర్డీవో సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, డి.ఎస్.పి. సత్యనారాయణ, తహసిల్దారులు షర్మిల, హెచ్. సెక్షన్ సూపరిండెంట్ రవీందర్ దత్తు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్ , వికారాబాద్ డిపో మేనేజర్ మహేష్ , అసిస్టెంట్ ఎగ్జామినేషన్ ఇన్చార్జి ప్రభు, ఎంఈఓ బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి



వికారాబాద్ బ్యూరో 7 అక్టోబర్ ప్రజా పాలన : గ్రామస్తులు అందరూ సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బుడిగె ఎల్లమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ సురేష్ ముదిరాజ్ లతో కలిసి వీధి వీధి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు జైదుపల్లి గ్రామాన్ని మైలారం దేవరంపల్లి రైతు వేదిక క్లస్టర్ నుండి గొట్టిముక్కల రైతు వేదిక క్లస్టర్ కు మార్చాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి మైలారం దేవరంపల్లి క్లస్టర్ నుండి గొట్టిముక్కల క్లస్టర్ కు మార్చాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ మంచినీటి పైపు లైన్లు ఎక్కడ లీకేజీలు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలన్నారు. గేట్ వాల్వ్ ఏర్పాటు చేసి ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పల్లె ప్రగతిలో కూల్చివేయని పాడు బడ్డ ఇండ్లను వెంటనే తొలగించాలని సర్పంచుకు కార్యదర్శికి సూచించారు. నెలలో మూడు సార్లు 1, 11, 21వ తేదీలలో మిషన్ భగీరథ త్రాగు నీటి ట్యాంకులను కచ్చితంగా శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ మంచి నీటిని ప్రజలందరూ.. త్రాగాలని అందుకు మిషన్ భగీరథ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. జైదుపల్లి గ్రామ సమీపంలోని మైసమ్మ కుంటలో నుండి విద్యుత్ లైన్ ను సైడ్ కు మార్చాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటు చేసి, తదితర విద్యుత్ సమస్యలు పరిష్కారం చేయాలని, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ లబ్ధిదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దూసుకుపోతున్న చలో చూద్దాం.. యూట్యూబ్ ఛానల్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఉరుకులు, పరుగుల, జీవితంలో ప్రజలందరూ ప్రతిరోజు బిజీబిజీగా విమానం కంటే వేగంగా ప్రయాణిస్తున్న ఈరోజుల్లో ప్రశాంతత కోసం ఒక నిమిషం గడిపేందుకు ఎదురు చూస్తాం.! ఆ నిమిషమే ప్రకృతిలో అయితే మనసుకు ఇంకా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఈ ప్రశాంతత కోసం ఎక్కడో వైజాగ్, బెంగళూర్, చెన్నై, కి వెళ్లాల్సిన అవసరం లేదు. అవును ఆశ్చర్యపోతున్నారా మీరు విన్నది నిజమే' మన కొమురం భీం జిల్లాలో ఎన్నో ప్రకృతి అందాలు ఆరబోసిన ఇలాంటి కొత్త ప్రదేశాన్ని చలో చూద్దాం యూట్యూబ్ ఛానల్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన టీం పరిచయం చేసింది. ఇప్పుడు ఒక "హాట్ టాపిక్ గా మారింది". అంతేకాదండోయ్ అక్కడ కారు అడవిలో ఒక వ్యక్తి జీవితాన్ని కూడా పరిచయం చేసింది. రాత్రి ఒక్కడే కాలం గడుపుతూ తన జీవితాన్ని సాగిస్తున్నాడు. ఇలా మరెన్నో ప్రకృతి అందాలు కొమురం భీం జిల్లా చలో చూద్దాం..యూట్యూబ్ ఛానల్ అతి త్వరలో మరిన్ని వింతలు విశేషాలను మన ముందుకు తెబోతుంది. ఇప్పటికే వీక్షకుల మెప్పు పొంది ప్రజాదరణ పొందింది.

## యన్మన్ గండ్ల గ్రామంలో ఆసరా పించను కార్యక్రమం



నవాబు పేట్ /(ప్రజా పాలన ప్రతినిధి:7) మండల పరిధిలో యన్మన్ గండ్ల గ్రామంలో కొత్తగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన, ఆసరాపించిని కార్యక్రమంలో పింఛన్ డబ్బులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా. విలేజ్ సెక్రటరీ సుష్మ , గ్రామ సర్పంచి జయమ్మ హనుమంతు , గ్రామ ఉపసర్పంచ్ రఘువీర్, ఆసరా పింఛన్ కొత్త కార్డులు వచ్చినవారికి డబ్బులు పంపి కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు వారి వారి పెన్షన్లను సద్వినియోగం చేసుకున్నారు

## మద్యం మత్తులో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి



జన్నారం, అక్టోబర్ 07, ప్రజాపాలన: మద్యం మత్తులో పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన మండలంలోని చింతగూడ గ్రామంలో చోటు చేసుకుంది. సెకండ్ ఎస్ఐ రాథోడ్ థానాజీ, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన నాసాని శంకరయ్య (53) కొంత కాలంగా మద్యానికి బానిసై మద్యం సేవించేవాడు. దసరా పండుగ సందర్భంగా ఎక్కువగా మద్యం తాగవద్దని కుటుంబ సభ్యులు చెప్పిన వినకుండ మత్తులో పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబీకులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించి చికిత్స జరుగుతూ ఉండగా గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారని ఎస్ఐ తానాజీ అన్నారు. మృతుని భార్య నాసాని కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తానాజీ తెలిపారు.

## బి కె గూడ పార్క్ వద్ద వృధాగా పోతున్న మంచినీరు.. పట్టించుకోని అధికారులు...



అమీర్ పేట్ (ప్రజాపాలన ప్రతినిధి ):అసలే వర్షాకాలం వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, మంచి నీరు వృధాగా పోతున్నా ఏ ఒక్క అధికారి ఇటువైపు చూడకపోవడం విచిత్రం. ఇది ఎక్కడో కాదు హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న అమీర్ పేట్ లోని బి కె గూడ పార్క్ చౌరస్తా వద్ద శుక్రవారం కొన్ని గంటలపాటు మంచి నీరు వృధాగా పోతున్నా ఏ అధికారి పట్టించుకోలేదు. ఐతే ఈ స్థలం బి కె గూడ వార్డు ఆఫీసుకు రెండు, మూడు అడుగుల దూరం లోనే ఉన్నా ఎవ్వరు పట్టించుకున్న దాఖలాలు లేవని, ఆఫీసు ముందే నీరు వృధాగ పోతుంటే పట్టించుకోని వారు ఇక వీధుల్లో ఇటువంటి సమస్యలు తలెత్తితే ఎంతలా చర్యలు తీసుకుంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మంచి నీటి లో మురుగు నీరు ఒకవేళ కలిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త డైరెక్టర్ తో రామ్ చరణ్ మంతనాలా?



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్ ఆర్ ఆర్' సక్సెస్ తో హాలీవుడ్ లోనే వెలిగిపోతున్నాడు. ఖండాలు దాటి విశ్వ వ్యాప్తమయ్యాడు. ఆ క్రేజ్ ని దృష్టిలో పెట్టుకునే చరణ్ తదుపరి ప్రాజెక్ట్ ల విషయంలో ఆచితూచి అడుగుల వేస్తున్నాడు. 'ఆర్ ఆర్ ఆర్' సెట్స్ లో ఉండగానే దేశం గర్వించదగ్గ దర్శకుడు శంకర్ ని లాక్ చేసి...ఆర్ సీ 15 ని సెట్స్ పైకి తీసుకెళ్లాడు. ఈ నేపథ్యంలో తదుపరి ప్రాజెక్ట్ పై చరణ్ కొన్ని నెలలుగా మంతనాలు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. 'జెర్సీ' ఫేం గౌతమ్ తిన్ననూరితో ఓ సినిమా చేస్తున్నట్లు అప్పట్లో ప్రకటించారు. కానీ ఇప్పుడీ సినిమా డైలమాలో పడింది. పాన్ ఇండియా స్టార్ ని గౌతమ్ ఎంత వరకూ ఎగ్జిక్యూట్ చేయగలడు? అన్న సందేహంతో తాత్కాలికంగా అతన్ని పక్కనబెట్టినట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో చరణ్ లిస్ట్ లో కొంత మంది బాలీవుడ్ దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. అలాగే కోలీవుడ్ మేకర్స్ అట్లీ.. లోకేష్ కనగరాజ్ లాంటి యువ మేకర్లతోనే చరణ్ సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం సాగింది. తాజాగా మరో టాలీవుడ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ట పేరు కూడా రేసులో చేరింది. చరణ్ వశిష్టతోనే కొద్ది రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. వశిష్ట 'బింబిసార'తో దర్శకుడిగా పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో అతనికి మంచి పేరొచ్చింది. కొత్తవాడైనా ఎంతో అనుభవం గల మేకర్ గా తెరకెక్కించారు. టైమ్ ట్రావెల్ నేపథ్యంగల కథని చక్కగా ఎగ్జిక్యూట్ చేసాడు. కథని తాను రాసుకున్న విధానం..వేఆఫ్ మేకింగ్ స్టైల్ అని అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రేక్షకులు సహా విమర్శకులు మెచ్చిన చిత్రంగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఇటీవల 'బింబిసార' సినిమా చూసి నేరుగా చరణ్ వశిష్టకి ఫోన్ చేసి ప్రశంసించారుట. తనకి మేకింగ్ విధానం బాగా నచ్చిందన్న విషయాన్ని హైలైట్ చేసినట్లు సమాచారం. ఆ మాటల మధ్యలోనే మంచి కథలేవేనా ఉంటే వచ్చి కలవమని అన్నారుట. వశిష్టపై నటసింహ బాలకృష్ణ..యంగ్ టైగర్ ఎన్టీర్ కన్ను కూడా ఉంది. అన్నయ్యకి పెద్ద సక్సెస్ ఇవ్వడంతో తమ్ముడు తారక్ అతనికి ఫిదా అయ్యాడు. ఆ రకంగా వశిష్ట తొలి సినిమాతోనే స్టార్ హీరోల దృష్టిలో పడ్డాడు. ఇక చరణ్ కొత్త వాళ్లని వెతికి పట్టుకోవడంలో దిట్ట. ఆ కోవలోనే గౌతమ్ ని తెరపైకి తెచ్చాడు. కానీ కొన్ని రకాల సందేహాలు చరణ్ ని వెనక్కి లాగిపెడుతున్నాయి. లేకుంటే ఇప్పటికే తదుపరి ప్రాజెక్ట్ ప్రకటన కూడా వచ్చేది.

# నాని రూ.100కోట్ల దసరా బిజినెస్!




నేచురల్ స్టార్ నాని బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకుని అయితే చాలాకాలం అయింది. డిఫరెంట్ సినిమాలు ట్రై చేస్తున్నాడు కానీ బాక్సాఫీస్ వద్ద మళ్ళీ రికార్డు స్థాయిలో అయితే ప్రాఫిట్స్ అందించడం లేదు. చివరగా నటించినా అంటే సుందరానికి సినిమా చాలా చోట్ల నష్టాలను మిగిల్చింది. అంతకంటే ముందు వచ్చిన శ్యామ్ సింగరాయ్ మాత్రం పరవాలేదు అనిపించే విధంగా పెట్టిన పెట్టుబడిన వెనక్కి తెచ్చింది. అయితే ఆ రెండు సినిమాల ఫలితాలపై నాని అయితే సంతృప్తిగా లేడు. ఇక ప్రస్తుతం అతని నమ్మకం మొత్తం కూడా దసరా సినిమాపైనే ఉంది. కొత్తదర్శకుడు శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వంలో తెరపైకి తీసుకు వస్తున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అయితే శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమా బడ్జెట్ కారణాల వలన మధ్యలో ఆగిపోవచ్చు అని టాక్ కూడా వచ్చింది. అంతేకాకుండా దీన్ని మరొక నిర్మాత ఆధీనంలోకి తీసుకున్నాడు అని కూడా వార్తలొచ్చాయి. అయితే నిర్మాత చెరుకూరి సుధాకర్ మాత్రం అందులో ఎలాంటి నిజం లేదని ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. ఇక ఆయన ఇటీవల విరాటపర్వం రామారావు ఆన్ డ్యూటీ సినిమాలతో ఊహించిన విధంగా డిజాస్టర్స్ అందుకున్నప్పటికీ కూడా ఈ సినిమాను 50 కోట్ల పెట్టుబడి తో తెరపైకి తీసుకువస్తున్నారు. అయితే ఈ సినిమాకు విడుదలకు ముందే మంచి డీల్స్ అయితే సెట్ అయినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా ఓటీటీ హక్కుల ద్వారానే ఈ సినిమాకు దాదాపు 30 కోట్ల వరకు వచ్చినట్లు సమాచారం.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?




బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ -3రని హోస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి - కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# వాల్తేరు వీరన్నతో 'క్రాక్' చూపనున్న రవితేజ




మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న మెగా154 కి వాల్తేరు వీరన్న అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. టైటిల్ విషయంలో త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమాలో మాస్ రాజా రవితేజ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెల్సిందే. మొన్నటి వరకు వైజాగ్ షెడ్యూల్ లో చిరంజీవితో పాటు రవితేజ కూడా పాల్గొని కీలక సన్నివేశాల చిత్రీకరణ లో పాల్గొన్నాడు. మెగా 154 సినిమాలో చిరంజీవి పాత్ర దాదాపుగా పూర్తి అయ్యిందట.. చిత్రీకరణ పూర్తి చేసుకున్న రవితేజ ప్రస్తుతం తన సినిమా రెగ్యులర్ షూట్ లో జాయిన్ అయ్యాడు. త్వరలో ధమాకా సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న రవితేజ తాజాగా చిరంజీవి సినిమాలో పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. రవితేజ ఇటీవలే క్రాక్ సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్నాడు. క్రాక్ సినిమాలో రవితేజ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించిన విషయం తెల్సిందే. మళ్లీ మెగా 154 సినిమాలో కూడా రవితేజ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్న నేపథ్యంలో తప్పకుండా సెంటిమెంట్ వర్కౌట్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో రవితేజ విక్రమార్కుడు సినిమాలో కూడా పోలీస్ గా కనిపించాడు. బాబీ ఈ సినిమా పై చాలా నమ్మకంతో ఉన్నాడు. చిరంజీవి కూడా చాలా ఎక్కువ అంచనాలు పెట్టుకుని మరీ సినిమాను చేయడం జరిగింది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు ఇప్పటికే అధికారికంగా ప్రకటించడం జరిగింది. చిరంజీవికి జోడీగా ఈసినిమా లో శృతి హాసన్ నటించిన విషయం తెల్సిందే.

# త్రివిక్రమ్ తో పాన్ ఇండియా ట్రయల్ కాదా?



తెలుగు సినిమా పయనం పాన్ ఇండియా నుంచి పాన్ వరల్డ్ వైపు సాగుతోంది. ఎంపిక చేసుకునే కథలు పాత్రలు యూనివర్శల్ అప్పీల్ తో లార్జర్ దేన్ లైఫ్ యాటిట్యూడ్ తో బాక్సాఫీస్ ప్రభంజనం సృష్టిస్తున్నాయి. ప్రభాస్ - చరణ్- ఎన్టీఆర్- పవన్ కల్యాణ్ సహా స్టార్ హీరోలంతా పాన్ ఇండియా కంటెంట్ పైనే దృష్టి సారిస్తున్నారు. ఇలాంటి సమయంలో సూపర్ స్టార్ మహేష్ కూడా రాజమౌళితో పాన్ ఇండియా మార్కెట్లో పాగా వేయాలని ప్లాన్ చేస్తున్నారు. కానీ అంతకుముందే త్రివిక్రమ్ తో కూడా మహేష్ పాన్ ఇండియా సినిమానే ప్రయత్నిస్తున్నారని గుసగుసలు వినిపించాయి. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 15న ప్రారంభం కానుంది. కానీ ఇందులో మహేష్ లార్జర్ దేన్ లైఫ్ పాత్రలో కనిపించరు. ఈ సినిమాలో మహేష్ సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా కనిపించనున్నాడని ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. అందుకు సంబంధించిన సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరిస్తారని సమాచారం. ఈ చిత్రం ఫ్యామిలీ డ్రామా.. త్రివిక్రమ్ మార్క్ పంచ్ డైలాగులతో కొనసాగుతుంది. మ్యూజికల్ గాను మ్యాజిక్ చేసేందుకు థమన్ ని ఎంపిక చేసుకున్నారు. ఇందులో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తోంది. పాపులర్ స్టార్లను కీలక పాత్రల కోసం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ ఆలోచనా విధానం చూస్తుంటే అతడు మరోసారి అల వైకుంఠపురములో .. సన్నాఫ్ సత్యమూర్తి తరహాలో ఫ్యామిలీ డ్రామాతోనే మ్యాజిక్ చేయాలని భావిస్తున్నారు. మహేష్ లాంటి ఛరిష్మా ఉన్న హీరోకి అతడి బాడీ లాంగ్వేజ్ కి తగ్గ కథాంశాన్ని త్రివిక్రమ్ ఎంచుకున్నారని అర్థమవుతోంది. ఇక ఈ మూవీలో మహేష్ గెటప్ ని పూర్తిగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే మహేష్ లుక్ కి సంబంధించిన కొన్ని ఫోటోలు లీకైన సంగతి తెలిసిందే. లాంగ్ హెయిర్.. టోన్డ్ బాడీతో అతడు స్పెషల్ గా కనిపించాడు. అతడు- ఖలేజా తర్వాత ఈ కాంబినేషన్ నుంచి వస్తున్న ఈ హ్యాట్రిక్ మూవీపై భారీ అంచనాలేర్పడుతున్నాయి.

# మరో వివాదంలో 'ఆదిపురుష్'



రామాయణం ఇతిహాసం ఆధారంగా రూపొందిన తాజా పౌరాణిక చిత్రం "ఆదిపురుష్". యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కించారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. ఈ మూవీ గురించే వార్తలు కనిపిస్తున్నాయి. అది కూడా ట్రోలింగ్ మరియు వివాదాలతో ట్రెండింగ్ లో ఉండటం గమనార్హం. 'ఆదిపురుష్' సినిమా షూటింగ్ 100 రోజుల్లోనే పూర్తయింది. అయితే మోషన్ క్యాప్చర్ మూవీ కావడంతో.. ఏడాది కాలంగా ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఎలాంటి ప్రచార చిత్రాలను వదలని మేకర్స్.. దసరా కానుకగా ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను లాంచ్ చేసి ప్రమోషన్స్ మొదలు పెట్టారు. అయితే ఈ వీడియోకి మిశ్రమ స్పందన వచ్చింది. 'ఆదిపురుష్' టీజర్ లో వీఎఫ్ఎక్స్ వర్క్స్ నాసిరకంగా ఉన్నాయని.. గ్రాఫిక్స్ చూస్తుంటే ఒక కార్టూన్ సినిమా చూస్తున్నట్లు ఉందని నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ మధ్య ఈ స్థాయిలో ట్రోలింగ్ ఎదుర్కొన్న టీజర్ లేదని చెప్పాలి. అయితే ఈ సినిమా హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని కొందరు రాజకీయ నాయకులు వ్యాఖ్యానించడంతో అది వివాదంగా మారింది. రాముడ్ని హనుమంతుడిని అవమానించేలా చిత్రీకరించారని.. రావణుడి పాత్రని కూడా అభ్యంతరకరంగా డిజైన్ చేసారని ఆరోపించారు. రామాయణాన్ని ఏమాత్రం పరిశోధన చేయకుండా 'ఆదిపురుష్' సినిమా చేసారని మండిపడ్డారు. ప్రస్తుతం ఇదే టాపిక్ మీద చర్చలు జరుగుతుండగా.. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రభాస్ సినిమా మరో వివాదంలో చిక్కుకొంది. 'ఆదిపురుష్' ఫస్ట్ లుక్ పోస్టర్ ను తమ పోస్టర్ నుంచి కాపీ కొట్టారని వానర్ సేన స్టూడియోస్ అనే యానిమేషన్ స్టూడియో ఆరోపణలు చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. తాము డిజైన్ చేసిన శివ పోస్టర్ ను కాపీ కొట్టి ఆదిపురుష్ ఫస్ట్ లుక్ ను రూపొందించారని.. తమ ఆర్ట్ వర్క్ కు టీ-సిరీస్ క్రెడిట్ ఇవ్వకపోవడం బాధాకరమని వానర్ స్టూడియోస్ పేర్కొంది. ఆదిపురుష్ ఫస్ట్ లుక్ లో ప్రభాస్ రాముడి అవతారంలో విల్లు ఎక్కుపెట్టడానికి రెడీ అవుతున్నట్లు కనిపించారు. యానిమేషన్ స్టూడియోస్ కు చెందిన శివ పోస్టర్ కూడా అచ్చు గుద్దినట్లు అలానే ఉంది. ఈ నేపథ్యంలో వానర్ సేన స్టూడియోస్ వారు తమ ఆర్ట్ వర్క్ ను ప్రభాస్ ఫస్ట్ లుక్ తో పోల్చుతూ.. ఇన్స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నారు. దీనికి మేకర్స్ ని ట్యాగ్ కూడా చేశారు. "మేము రూపొందించిన శివ పోస్టర్ ను స్ఫూర్తిగా తీసుకొని 'ఆదిపురుష్' ఫస్ట్ లుక్ ను డిజైన్ చేశారు. టీ-సిరీస్ వారు ఒరిజినల్ క్రియేటర్ కు గుర్తింపు ఇవ్వకపోవడం బాధకరం" అని వానర్ సేన స్టూడియోస్ టీమ్ అసహనం వ్యక్తం చేసింది. మరి దీనిపై మేకర్స్ ఎలాంటి వివరణ ఇస్తారో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989